



'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

అక్షర **రాజముద్ర**

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAMUDHRA | RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | గురువారం | 05.03.2026 | సంపుటి: 3 | సంచిక: 33 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | THURSDAY | 05.03.2026 | V0LUME : 3 | ISSUE : 33 | PAGES: 8 | COST: 2/- |



**విలేకరులు కావలెను**

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575


# రేషన్ కార్డుదారులకు తీపి కబురు..

## మూడు నెలల రేషన్ ఏప్రిల్‌లోనే పంపిణీ..

## తెలంగాణ లబ్ధిదారులకు ఒకేసారి 18 కిలోల చొప్పున సన్నబియ్యం..

## సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్న ప్రభుత్వం



**హైదరాబాద్, మార్చి 05:**

తెలంగాణ రాష్ట్రంలోని కోటి మందికి పైగా ఉన్న రేషన్ కార్డు లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం అదిరిపోయే శుభవార్త అందించింది. రాబోయే వేసవి కాలంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని.. పేద ప్రజలు ప్రతి నెలా రేషన్ దుకాణాల వద్ద గంటల తరబడి వేచి ఉండి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి ఏప్రిల్ నెలలోనే పంపిణీ చేయాలని కేంద్ర పౌర సరఫరాల శాఖ అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. మార్చి మొదటి వారంలోనే భానుడి భగభగలు మొదలవ్వడం, రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో లబ్ధిదారుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఈ ముందస్తు పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ నిర్ణయం వల్ల తెలంగాణలో ఉన్న సుమారు ఒక కోటి మూడు లక్షల ఆహార భద్రత కార్డుదారులకు భారీ ఉపశమనం

..మిగతా 2లో

### మార్చి 8న అసెంబ్లీలో భారీ మార్పులు..!

- మార్చి 8న నూతన కౌన్సిల్ హాల్ ప్రారంభం
- అసెంబ్లీ ప్రాంగణంలో 'తెలంగాణ తల్లి' విగ్రహ ఆవిష్కరణ
- సీఎం, మండలి చైర్మన్ కొత్త ఛాంబర్లకు శ్రీకారం
- ఒకే ప్రాంగణంలో బడ్జెట్ సమావేశాలు – పాలనలో సులభతరం

02

# టీచర్ల వేతనాలపై అపోహలొద్దు

- ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు
- విద్యాకమిషన్ నివేదికపై వివరణ
- ప్రతిపక్ష విమర్శలపై ఆగ్రహం
- దుష్ప్రచారం చేయొద్దని సూచనలు






**హైదరాబాద్, మార్చి 05:**

తెలంగాణలో విద్యాకమిషన్ నివేదికపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు బుధవారం ప్రతిస్పందించారు. రాష్ట్ర సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ, విద్యాకమిషన్ రిపోర్టు తయారీకి ముందే వివిధ విద్యావేత్తల, సిబ్బంది, పరిశ్రమ నిపుణుల సలహాలను సేకరించారని, అందువల్ల ప్రతిపక్షాలు చేస్తున్న

..మిగతా 2లో

# ఇరాన్‌పై దాడులు ఆపండి

- అగ్ర దేశాలకు చైనా హెచ్చరిక
- సైనిక చర్యలు ఆపాలని డిమాండ్
- నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్‌లో ప్రస్తావన
- తమ అభిప్రాయాలు తెలిపిన చైనా ప్రతినిధులు
- సైనిక శక్తితో సమస్యలు పరిష్కారం కావని వెల్లడి



**నేషనల్‌బ్యూరో, (ప్రజాస్వరం):**

మధ్యప్రాచ్యంలో పరిస్థితులు రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా వైమానిక దాడులు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ మరణించాడు. ఇరాన్ ప్రభుత్వం దీన్ని ధృవీకరించింది. దీంతో పరిస్థితి గందరగోళంగా మారింది. అయినా కూడా ఇరాన్‌పై సైనిక ఒత్తిడి కొనసాగుతుందనే వార్తలు వస్తున్నాయి. పలు వ్యూహాత్మక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయని అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ దాడులు ప్రాంతీయ భద్రతపై ప్రభావం చూపే అవకాశముందని ఆందోళనలు

..మిగతా 2లో

# పాలన గాడి తప్పింది

- ఐఏఎస్, ఐపీఎస్‌లను సీఎం బెదిరిస్తున్నారు
- రెండున్నరేండ్లలో ఐదుసార్లు బదిలీలు
- మాటవినకపోతే ట్రాన్స్ ఫర్ చేస్తున్నారు
- ప్రజాసమస్యల పరిష్కారంలో తీవ్రమైన ఆలస్యం
- కాంగ్రెస్ నేతల అవినీతి త్వరలో బయటపెడతా
- మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు

**హైదరాబాద్, మార్చి 05:**

రాష్ట్రంలో పరిపాలనా వ్యవస్థ సరిగా నడవడంలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత టి. హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు పరిపాలన పట్టడంలేదని ఆరోపించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను పదేపదే బదిలీ చేయడం వల్ల ప్రభుత్వ యంత్రాంగం స్థిరత్వం కోల్పోతుందని అన్నారు. రెండున్నరేళ్ల వ్యవధిలో ఐదు సార్లు భారీ ఎత్తున బదిలీలు చేపట్టారని, ఇది రాష్ట్ర చరిత్రలో అరుదైన విషయమని పేర్కొన్నారు. తరచూ బదిలీలతో పాలన కుంటుపడుతోందని,

..మిగతా 2లో



# టీవీకేకు ఈ ఎన్నికలు ఎమోషన్

- తంజావూరు సభలో విజయ్ భావోద్వేగం
- పార్టీ మేనిఫెస్టో ఆవిష్కరించిన దళపతి
- అన్ని పార్టీలను ఓడిస్తామని ధీమా
- తనపై వస్తున్న ఆరోపణలపై కీలక వ్యాఖ్యలు
- ప్రజలతో తన బంధాన్ని విడగొట్టలేరని వెల్లడి



**హైదరాబాద్, మార్చి 05:**

కొన్ని నెలల్లో జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ నటుడు విజయ్ సక్సెస్‌టీమ్ పార్టీతో (టీవీకే) బరిలో ఉంటుండటంతో రాజకీయ

..మిగతా 3లో


# 40 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలి

- కేంద్రానికి తెలంగాణ బీసీ కమిషన్ విజ్ఞప్తి
- జనాభా గణనకు ముందే చేయాలన్న కమిషన్
- రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక లేఖ
- రిజర్వేషన్ల అంశం తేలేందుకు కీలకం

**హైదరాబాద్, మార్చి 05:**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మరో 40 బీసీ కులాలను తక్షణమే కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర బీసీ కమిషన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. త్వరలో జరగబోయే జనాభా గణన

..మిగతా 2లో




# ఇది మనిషి సృష్టించిన విషాదం..

- ఇరాన్‌లోని పాఠశాలపై మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మృతి
- తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్
- ఈ యుద్ధాలు రాబోయే తరాలకు తీరని శోకాన్ని మిగిలిస్తాయని వ్యాఖ్య



02

# సింగూరు ప్రాజెక్ట్ వేగవంతం చేయాలి

- పనుల్లో నిర్లక్ష్యంపై ఆగ్రహం
- మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన సమీక్ష
- హాజరైన రాజనర్సింహా, వివేక్, అధికారులు
- డ్యామ్ భద్రతపై ప్రత్యేక దృష్టి
- నష్టపోతున్న రైతులకు పరిహారం

## కాంట్రాక్టర్లకు మంత్రుల డెడ్‌లైన్



**హైదరాబాద్, మార్చి 05:**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రులు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా సింగూరు ప్రాజెక్టుకు సంబంధించిన పనులు ఆలస్యం కాకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి

..మిగతా 2లో

# ఇరాన్‌పై దాడులు ఆపండి

మొదటిపేజీ తరువాయి

వ్యక్తమవుతున్నాయి.
ఈ పరిణామాలపై ప్రారంభంలో నిశ్శబ్దంగా ఉన్న చైనా, గత రెండు రోజులుగా తన స్పందనను మరింత స్పష్టంగా తెలియజేస్తోంది. బీజింగ్‌లో జరిగిన నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ వార్షిక సమావేశాల సందర్భంగా చైనా ప్రతినిధులు ఈ అంశంపై మాట్లాడారు. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదని, సైనిక శక్తిని ఉపయోగించి సమస్యలను పరిష్కరించడం సరైన మార్గం కాదని చైనా స్పష్టం చేసింది. చైనా ప్రతినిధి లౌ క్విన్జియాన్ మాట్లాడుతూ, ఏ దేశానికీ ఇతర దేశాల విధిని నిర్ణయించే హక్కు లేదన్నారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో అగ్రరాజ్యాల ఆధిపత్యం అనేది సమానత్వానికి విరుద్ధమని చెప్పారు. ఐక్యరాజ్యసమితి నియమాలు, అంతర్జాతీయ చట్టాలు గౌరవించబడాలని ఆయన పిలుపునిచ్చారు. సమస్యలు ఉన్నప్పటికీ వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకోవడం మాత్రమే సరైన మార్గమని అభిప్రాయపడ్డారు.
ఇరాన్ తన సార్వభౌమత్వాన్ని, భౌగోళిక సమగ్రతను కాపాడుకోవడానికి హక్కు ఉందని చైనా పునరుద్ఘాటించింది. ఇరాన్‌పై జరుగుతున్న సైనిక చర్యలు ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీసే అవకాశముందని హెచ్చరించింది. అంతర్జాతీయ సమాజం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఉద్రిక్తతలు తగ్గించే చర్యలు తీసుకోవాలని కోరింది.ఇదే సమయంలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కూడా వివిధ దేశాల నేతలతో సంప్రదింపులు జరిపారు. ఇరాన్, ఒమన్, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రులతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధ వాతావరణం మరింత విస్తరించకుండా తక్షణ చర్యలు అవసరమని చెప్పారు.
అమెరికా, ఇజ్రాయెల్ చర్యలు పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తున్నాయని చైనా అభిప్రాయపడుతోంది. సైనిక బలాన్ని ఆధారంగా చేసుకుని ఇతర దేశాలపై ఒత్తిడి తేవడం అంతర్జాతీయ శాంతికి ముప్పు అని విమర్శించింది. ప్రపంచం "అడవి చట్టం" వైపు వెళ్లకూడదని హెచ్చరించింది. శక్తివంతమైన దేశాలు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించింది.ఇరాన్ అణు కార్యక్రమం అంశం కూడా ఈ ఉద్రిక్తతలకు ప్రధాన కారణంగా చెప్పబడుతోంది. ఇరాన్ అణు కార్యక్రమం శాంతి పరమైనదేనని టెహ్రాన్ పలుమార్లు పేర్కొంటోంది. అయితే అమెరికా, ఇజ్రాయెల్ ఈ అంశంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ అణు సమస్యను కేవలం దౌత్యపరమైన చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని చైనా స్పష్టం చేసింది. యుద్ధం ద్వారా సమస్యలు పరిష్కరించలేమని అభిప్రాయపడింది.
ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ద్వారా శాంతి చర్చలు జరగాలని చైనా సూచించింది. అవసరమైతే తాము నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ప్రాంతీయ దేశాలు కూడా సహకరించాలని కోరింది. మరోవైపు ఇరాన్ ప్రభుత్వం తమ దేశ భద్రతను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. తమపై జరిగిన దాడులకు తగిన సమాధానం ఇస్తామని హెచ్చరించింది. ప్రాంతీయ దేశాలు ఈ పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. గల్ఫ్ దేశాలు కూడా అప్రమత్తంగా ఉన్నాయి.
ప్రపంచ మార్కెట్లపై కూడా ఈ ఉద్రిక్తతల ప్రభావం కనిపిస్తోంది. చమురు ధరలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య మార్గాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నెలకొంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సమాజం శాంతి చర్చలకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపులు పెరుగుతున్నాయి. సైనిక చర్యలు మరింత విస్తరించకుండా అన్ని దేశాలు కట్టుబడి ఉండాలని కోరుతున్నారు. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడమే శాశ్వత పరిష్కారమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.
మొత్తంగా చూస్తే, ఇరాన్‌పై కొనసాగుతున్న సైనిక ఉద్రిక్తతలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో అనిశ్చితి నెలకొంది. చైనా లాంటి ప్రధాన దేశాలు శాంతి కోసం పిలుపునిస్తుండగా, అమెరికాఇజ్రాయెల్ చర్యలు, ఇరాన్ ప్రతిస్పందన తదుపరి పరిణామాలను నిర్ణయించనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ దేశాలు జాగ్రత్తగా ముందుకు సాగాల్సిన అవసరం ఏర్పడింది. ప్రస్తుతం అత్యవసరంగా కావలసింది ఉద్రిక్తతలను తగ్గించడం, సంభాషణకు మార్గం సుగమం చేయడం. యుద్ధం కాకుండా శాంతి వైపు అడుగులు పడితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధ్యమవుతుంది. ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తున్న ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో కీలక మలుపు తిరిగే అవకాశముంది.

# 40 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలి

మొదటిపేజీ తరువాయి


కంటే ముందే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసింది. వచ్చే జనాభా గణనలో భాగంగా తెలంగాణలో ఇళ్ల జాబితా సేకరణ పనులు 2026 మే 11 నుంచి జూన్ 9 వరకు జరుగుతాయి. ఆ తర్వాత అసలైన జనాభా లెక్కింపు 2027 ఫిబ్రవరి 9 నుంచి ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుంది. ఈ లోపే కులాల మార్పులు జరగాలని కమిషన్ కోరుతోంది.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 130 కులాలను బీసీలుగా గుర్తించింది. వీరికి రాష్ట్రస్థాయిలో అన్ని పథకాలు అందుతున్నాయి. కానీ.. కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్న ఓబీసీ జాబితాలో మాత్రం మన రాష్ట్రం నుంచి కేవలం 90 కులాలు మాత్రమే ఉన్నాయి. మిగిలిన 40 కులాల పేర్లు కేంద్ర జాబితాలో లేవు. అందులో భాగంగానే బీసీ కమిషన్ ఈ సిఫారసులు చేసింది. జనాభా గణనలో ఈ 40 కులాల వారు బీసీలుగా నమోదు కాకపోతే.. రాష్ట్రంలో బీసీల సంఖ్య వాస్తవం కంటే తక్కువగా నమోదయ్యే ప్రమాదం ఉంది. తద్వారా బీసీలకు అందాల్సిన నిధులు, ప్రయోజనాలు తగ్గిపోయే అవకాశం ఉంటుంది.
ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కమిషన్ పలుమార్లు కేంద్రానికి విన్నవించినా ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అందుకే.. జనాభా గణన ప్రారంభం కాకముందే ఈ 40 కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని బీసీ కమిషన్ చైర్మన్.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుకు లేఖ రాశారు. సాధారణంగా ఒక కులాన్ని కేంద్ర జాబితాలో చేర్చాలంటే రాష్ట్ర కమిషన్ సిఫార్సు మేరకు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆమోదం తెలపాలి. ఈ ప్రక్రియ పూర్తయితేనే ఆ కులాల విద్యార్థులకు సెంట్రల్ యూనివర్సిటీల్లో సీట్లు, రైల్వే, బ్యాంకింగ్ వంటి కేంద్ర ఉద్యోగాల్లో రిజర్వేషన్ లభిస్తుంది. దీనిపై జాతీయ బీసీ కమిషన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.




# రేషన్ కార్డుదారులకు తీపి కబురు..

మొదటిపేజీ తరువాయి

కలగనుంది.
ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చేపట్టింది. దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం తెలంగాణలోనే కార్డులోని ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున అత్యంత నాణ్యమైన సన్నబియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తోంది. ఇప్పుడు కేంద్రం సూచన మేరకు మూడు నెలల కోటాను ఒకేసారి పంపిణీ చేస్తే.. ఒక్కో వ్యక్తికి ఏకంగా 18 కిలోల సన్నబియ్యం చేతికి అందుతాయి. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే వారికి సుమారు 72 కిలోల బియ్యం ఒకే దఫాలో లభిస్తాయి. దీనివల్ల వేసవి సెలవుల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లేవారికి లేదా ఎండల వల్ల బయటకు రాలేని వారికి ఆహార ధాన్యాల కొరత లేకుండా ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. అయితే ఈ భారీ మొత్తంలో బియ్యాన్ని పంపిణీ చేసేందుకు అవసరమైన నిల్వలు, రవాణా సౌకర్యాలపై తెలంగాణ పౌర సరఫరాల శాఖ ప్రస్తుతం లోతుగా సమీక్షిస్తోంది.
గత ఏడాది వర్షాకాలంలో ఇలాగే మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి ఇచ్చినప్పుడు రేషన్ డీలర్లు, లబ్ధిదారులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధానంగా రేషన్ దుకాణాల్లో మూడు నెలల స్టాక్‌ను భద్రపరచడానికి సరిపడా స్థలం లేకపోవడం డీలర్లకు పెద్ద సమస్యగా మారింది. మరోవైపు.. బయోమెట్రిక్ విధానంలో ఒకేసారి మూడు నెలల కోటా తీసుకోవాలంటే లబ్ధిదారులు ఈపోస్ యంత్రంపై మూడు సార్లు వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. సర్వర్ సమస్యలు తలెత్తితే ఒక్కో కార్డు పూర్తి కావడానికి 15 నుండి 20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఇది దుకాణాల వద్ద రద్దీకి దారితీయవచ్చు. ఈ సాంకేతిక అడ్డంకులను అధిగమించేందుకు అధికారులు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. రవాణా ఖర్చులు తగ్గడం, హమాలీలకు పని భారం తగ్గడం వంటి సానుకూల అంశాలు ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నిర్ణయం అమలులోకి వస్తే ఏప్రిల్ నెలలోనే పేద కుటుంబాల ఇళ్లలో బియ్యం నిల్వలు నిండుగా ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ సన్నబియ్యం పంపిణీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో.. కేంద్రం ఇచ్చిన ఈ వెసులుబాటును వినియోగించుకుని ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక షెడ్యూల్, పంపిణీ తేదీలను ప్రభుత్వం ప్రకటించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.



# ఇది మనిషి సృష్టించిన విషాదం..

* ఇరాన్‌లోని పాఠశాలపై మిస్సైల్ దాడిలో 165 మరిది విద్యార్థినులు మృతి
* తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్
* ఈ యుద్ధాలు రాబోయే తరాలకు తీరని శోకాన్ని మిగిలిస్తాయని వ్యాఖ్య


హైదరాబాద్, మార్చి 05:



ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దాడులతో మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్, అమెరికా బలగాలు వైమానిక దాడులతో ఇరాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పైన, తన పరిసర దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైన ప్రతిదాడులు చేస్తోంది. ఫలితంగా పశ్చిమాసియాలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి.
ఈ నేపథ్యంలో ఈ మారణహోమంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కామెంట్ చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఓ బాలికల పాఠశాల నేలమట్టమవగా.. ఆ శిథిలాల కింద చిక్కుకుని 165 మంది బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇవాళ వారి అంత్యక్రియలు విషాదకరంగా జరిగాయి.
ఈ నేపథ్యంలో.. 'పాఠశాలపై ఇజ్రాయెల్, అమెరికా బలగాలు జరిపిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన 165 మంది బాలికల అంత్యక్రియలకు సంబంధించిన భయంకరమైన, మనసును కలచివేసే దృశ్యాలు..' అని పేర్కొంటూ కేటీఆర్ ఆ మరణించిన బాలికల సామూహిక సమాధుల దృశ్యాన్ని తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.
యుద్ధం ఆవశ్యకత గురించి చెబుతున్న ఉద్దేశాలు ఏవైనా ఇది మనిషి సృష్టించిన విషాదమేనని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ యుద్ధం రాబోయే తరాలకు బాధను, విషాదాన్ని మాత్రమే మిగిల్చుతుందని తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు.

# పాలన గాడి తప్పింది

మొదటిపేజీ తరువాయి



కొత్తగా వచ్చిన అధికారులు పరిస్థితులను అర్థం చేసుకునేలోపే మరోసారి బదిలీ అవుతున్నారని విమర్శించారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరుగుతోందని వ్యాఖ్యానించారు.
ప్రత్యేకంగా Greater Hyderabad Municipal Corporation (జీహెచ్ఎంసీ) కమిషనర్ల మార్పులపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే నలుగురు కమిషనర్లు మారడం పరిపాలనా అస్థిరతకు నిదర్శనమని అన్నారు. ముఖ్యమైన నగర అభివృద్ధి పనులు నిరంతర పర్యవేక్షణ కోరుతాయని, కానీ తరచూ అధికారుల మార్పులతో ఆ పనులు ప్రభావితమవుతున్నాయని అభిప్రాయపడ్డారు.
ఇటీవల జరిగిన కలెక్టర్ల సదస్సులో సీఎం బెదిరింపు ధోరణిలో మాట్లాడారని హరీశ్‌రావు ఆరోపించారు. సీఎం, మంత్రులకు నచ్చకపోతే అధికారులను వెంటనే బదిలీ చేస్తున్నారని, కొందరికి పోస్టింగులు ఇచ్చినా జాయిన్ అయ్యే పరిస్థితి లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ఐఏఎస్, ఐపీఎస్‌లపై ఒత్తిడి తేవడం సరికాదని సూచించారు.
కాంగ్రెస్ నేతల అవినీతి, బినామీ వ్యవహారాలపై త్వరలోనే ఆధారాలతో బయటపెడతామని హరీశ్‌రావు హెచ్చరించారు. పరిపాలనలో పారదర్శకత లేకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని స్థిరంగా ఉంచి ప్రజాసేవకు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## మండలంలో వైసిపి 20 గ్రామ కమిటీల డిజిటలైజేషన్ పూర్తి.

* మంత్రాలయం నియోజకవర్గం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి.

హైదరాబాద్, మార్చి 05:

పెద్దకడబూరు మండలంలోని 20 పంచాయతీల గ్రామ కమిటీలు అనుబంధ విభాగాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మంత్రాలయం నియోజకవర్గం శాసనసభ్యులు వైసీపీ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డికు అందజేశారు, సుమారు 2200 మందిని కమిటీలో నియమించినట్లు వారు తెలిపారు, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం కోసం ఈ ప్రక్రియ చేపట్టినట్లు నాయకులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో దొడ్డి మేకల సర్పంచ్ చంద్రశేఖర్ వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల వేతనాలపై అపోహలొద్దు

మొదటిపేజీ తరువాయి



ఆరోపణలు బద్ధకం అని చెప్పారు. వీరి ప్రకారం, "కమిషన్ నివేదికలో సూచించిన ప్రతీ అంశం కచ్చితమైన పరిశీలన తర్వాతే సూచించబడింది. ఇది ఒక చట్టబద్ధ, పరిశీలనాపూర్వక నివేదిక. అయితే, ప్రతిపక్షాలు చిన్న విషయాలను ఇలా చేయడం సరి కాదని ప్రచారం చేస్తున్నారు" అని కే.కేశవరావు అన్నారు.

**విద్యాకమిషన్ సిఫార్సుల వివరాలు**

ఆకునూరి మురళి కమిషన్ నివేదికలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది వేతనాలను సమీక్షించింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలలో టీచర్లు, అసిస్టెంట్ టీచర్లు, మరియు ఇతర బోధనేతర సిబ్బందికి ప్రస్తుతం ఉన్న వేతనాలు ఇతర రాష్ట్రాల సామాన్య ప్రమాణాలతో పోలిస్తే కొంచెం ఎక్కువగా ఉన్నాయని కమిషన్ గుర్తించింది. దీంతో, భవిష్యత్తులో ఈ వేతనాలను హేతుబద్ధీకరించడం అవసరమని సూచించింది. ఇది వల్ల, ప్రతిపక్షాలు 'సమస్య ఎక్కువ' అని ప్రస్తావిస్తూ దార్శనిక విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. కానీ కే.కేశవరావు స్పష్టం చేసినట్టు, "కమిషన్ సిఫార్సులు సకాలంలో అమలు చేస్తూ, టీచర్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచేలా ప్రభుత్వం ముందడుగు వేస్తుంది. ఇది ప్రతిపక్షాల ప్రచారం కింద తప్పుగా అర్థం చేసుకోవద్దు" అని చెప్పారు.

**టీచర్ల సేవలను గుర్తించాలి**

జీతాల వివాదంపై ప్రత్యేకంగా కే.కేశవరావు "ప్రతిపక్షాలు జీతాల అంశాన్ని దుష్ప్రచారం చేస్తూ టీచర్ల ప్రతిష్టను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఉపాధ్యాయులు సమాజంలోని విద్యార్థుల భవిష్యత్తును దారితప్పకుండా చదువుతారు. వారి సేవలకు తగిన గౌరవం ఇవ్వాలి. ఈ సమాజంలో ఉపాధ్యాయులు మాత్రమే కాదు, ఇతర బోధనేతర సిబ్బందిని కూడా లెక్కపెట్టాలి" అని ఆయన అన్నారు. అంతేకాకుండా, కే.కేశవరావు విద్యాకమిషన్‌లో అసలు విద్యావేత్తలు లేరనే విమర్శలను కూడా ఖండించారు. "కమిషన్ నివేదిక రూపొందించేటప్పుడు అన్ని స్థాయి విద్యావేత్తల, విద్యా నిపుణుల సలహాలను తీసుకున్నాం. స్కూల్, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు బోధించిన అనుభవం ఉన్న వ్యక్తులు కమిషన్‌లో ఉన్నారు" అని చెప్పారు.

**ప్రతిపక్షాలకు సున్నితమైన సూచన**

కే.కేశవరావు ప్రభుత్వం ఈ నివేదికను అమలు చేస్తుందని, జీతాల విషయాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం వల్ల రాజకీయ వాయిద్యం రాదు అని స్పష్టం చేశారు. "ప్రతిపక్షాలు ప్రజలకు తప్పు దారిలో వివరాలను పంచకూడదు. విద్యావేత్తలు, ఉపాధ్యాయుల కృషికి తగిన గౌరవాన్ని చూపాలి. మేము సిఫార్సులను పరిశీలించి, సమయానికి అమలు చేస్తాం" అని చెప్పారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం ముందుకు సాగడానికి సిద్ధంగా ఉన్నదని, విద్యా కమిషన్ సూచనలు విద్యావేత్తల మరియు ఉపాధ్యాయుల మేలు కోసం మాత్రమే ఉన్నాయని కే.కేశవరావు పేర్కొన్నారు.

# మార్చి 8న అసెంబ్లీలో భారీ మార్పులు..!

* మార్చి 8న నూతన కౌన్సిల్ హాల్ ప్రారంభం
* అసెంబ్లీ ప్రాంగణంలో 'తెలంగాణ తల్లి' విగ్రహ ఆవిష్కరణ
* సీఎం, మండలి చైర్మన్ కొత్త ఛాంబర్లకు శ్రీకారం
* ఒకే ప్రాంగణంలో బడ్జెట్ సమావేశాలు – పాలనలో సులభతరం

హైదరాబాద్, మార్చి 05:

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణం మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదిక కానుంది. అసెంబ్లీ ప్రాంగణ అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా మార్చి 8వ తేదీన నూతనంగా నిర్మించిన కౌన్సిల్ హాల్‌ను ప్రారంభించనున్నారు. కౌన్సిల్ హాల్ ప్రారంభోత్సవం జరిగే అదే రోజున (మార్చి 8) అసెంబ్లీ ప్రాంగణంలో 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర అస్తిత్వానికి, గౌరవానికి చిహ్నంగా ఈ విగ్రహాన్ని అక్కడ ఏర్పాటు చేస్తున్నారు.
నూతన కౌన్సిల్ హాల్‌తో పాటు, అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి (CM) ఛాంబర్‌ను , శాసనమండలి చైర్మన్ ఛాంబర్‌ను కూడా ప్రభుత్వం అదే రోజున ప్రారంభించనుంది. దీనికి సంబంధించి ఏర్పాట్లు ఇప్పటికే తుది దశకు చేరుకున్నాయి. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం, ఈసారి జరగబోయే బడ్జెట్ సమావేశాలను ఒకే ప్రాంగణంలోని అసెంబ్లీ , నూతన కౌన్సిల్ హాల్‌లలో నిర్వహించనున్నారు. ఉభయ సభల సమావేశాలు ఒకే ప్రాంగణంలో జరగడం వల్ల పాలనాపరమైన పనులు మరింత సులభతరం కానున్నాయి.



# టీవీకేకు ఈ ఎన్నికలు ఎమోషన్

మొదటిపేజీ తరువాయి



వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. తంజావూరు జిల్లాలో జరిగిన పెద్ద ర్యాలీలో తన పార్టీ మ్యానిఫెస్టోను విజయ్ ఆవిష్కరించారు.

ఈ ఎన్నికలు సాధారణంగా ఉంటాయని, కానీ తనకు మరియు తనను మద్దతు ఇచ్చే ప్రజలకు ప్రత్యేక భావోద్వేగమని ఆయన తెలిపారు. "తమిళనాడులో ఇతర పార్టీలకు సాధారణం, కానీ మా ప్రజలకు ఇవి ఒక వ్యక్తిగత, భావోద్వేగ అంశం. ఈసారి టీవీకే అన్ని పార్టీలను ఓడిస్తుందని నమ్మకం ఉంది. క్రికెట్ లో సీఎస్కేకు ప్రజలు వేరిగా స్పందిస్తే.. ఎన్నికల్లో టీవీకే కూడా అదే ప్రభావం చూపిస్తుంది. ప్రజల మనసులోని అనుబంధాన్ని ఎవరు విడగొట్టలేరు" అని ఆయన ర్యాలీలో చెప్పారు.

విజయ్ ఎన్నికల హామీలలో ముఖ్యంగా రైతు బిడ్డల విద్య, మత్స్యకారుల సంక్షేమం, అవినీతి నినాదంపై దృష్టి పెట్టారు. "రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతు కుటుంబాల పిల్లల ఉన్నత విద్య ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది. ఆ కుటుంబాల్లో ఎవరికి ప్రభుత్వ ఉద్యోగం ఉండకూడదు. పెద్ద మొత్తంలో ఖర్చు చేయలేని పేదలకు మద్దతు ఇవ్వడమే మా ఉద్దేశం. మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు తీసుకుంటాం. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

అలాగే, ఈ ఏడాది పొంగల్‌కి రిలీజ్ కావాల్సిన ఆయన చిత్రం 'జననాయగన్'ను న్యాయపరమైన సమస్యల కారణంగా వాయిదా పడిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. "చాలామంది మద్దతు ఇచ్చారు, ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా వారిలో ఉన్నారు. ఆయనకు కృతజ్ఞతలు. అయినప్పటికీ, పరిస్థితిలో ఇంకా మార్పు కనిపించలేదు" అని విజయ్ వ్యాఖ్యానించారు. ఈ ర్యాలీతో టీవీకే పార్టీకి తమిళనాడులో రాజకీయ రంగంలో ప్రధాన హవా ఏర్పడినట్లు రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు.

# సింగూరు ప్రాజెక్ట్ వేగవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి

వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**డ్యాం భద్రతపై ప్రత్యేక దృష్టి**

జాతీయ డ్యాం భద్రత సంస్థ సూచించిన నిబంధనల ప్రకారం సింగూరు డ్యాం పరిరక్షణ పనులను వెంటనే ప్రారంభించాలని నిర్ణయించారు. ఇందుకోసం నిపుణులతో ప్రత్యేక సాంకేతిక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.రాబోయే జూలై నెలాఖరులోగా రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. కాలువల లైనింగ్ పనులను జూన్ 26లోపు పూర్తి చేయాలని గడువు విధించారు. పనుల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని హెచ్చరించారు.



**ఆందోల్ ప్రాంతానికి 40 వేల ఎకరాలకు నీరు**

ఆందోల్ నియోజకవర్గంలో సుమారు 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రణాళికకు సంబంధించిన సమగ్ర నివేదికలను త్వరగా సిద్ధం చేయాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. ఉగాది పండుగకు ముందు శంకుస్థాపన చేయాలని అధికారులకు ఆదేశించారు.సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చేయాలని, సుందరీకరణ పనులు చేపట్టాలని మంత్రులు పేర్కొన్నారు.

**చెరువుల పునరుద్ధరణకు ఆదేశాలు**

ఆందోల్ ప్రాంతంలోని చిన్న చెరువుల పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. టెండర్లు పూర్తి చేసి ఈ సాగు సీజన్‌లోనే రైతులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ములుగు జిల్లాలో ప్రాజెక్టులపై సమీక్ష**

ములుగు జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై కూడా మంత్రులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ములుగు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయాలని నిర్ణయించారు. భూసేకరణకు సంబంధించిన అంచనాలు, ప్రతిపాదనలు 15 రోజుల్లో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

**రైతులకు మంచి పరిహారం**

భూసేకరణ పూర్తయ్యాక ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వెంటనే నష్టపరిహారం చెల్లిస్తామని మంత్రులు తెలిపారు. భూములు కోల్పోయే రైతులకు అనుకూలమైన ప్యాకేజీ అందిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే తామే గ్రామాలకు వెళ్లి రైతులతో మాట్లాడతామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం భూసేకరణ విషయంలో కఠినంగా వ్యవహరించిందని విమర్శించారు. తమ ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు.

**రామప్ప–లక్నవరం అనుసంధాన పనులు**

రామప్ప మరియు లక్నవరం మధ్య నీటి అనుసంధాన ప్రాజెక్టుకు అవసరమైన అదనపు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి రైతులకు సాగునీరు అందించాలని ఆదేశించారు.

**దేవాదుల, సమ్మక్క-సారాలమ్మ ప్రాజెక్టులు**

దేవాదుల ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ అంశంపై మరోసారి 15 రోజుల్లో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమ్మక్కసారాలమ్మ ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా, ముంపు బాధితులకు పరిహారం చెల్లించి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.

**కాంట్రాక్టర్లపై ఆగ్రహం**

పనుల్లో ఆలస్యం చేస్తున్న కాంట్రాక్టర్లపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు త్వరగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**రైతులకే ప్రాధాన్యం**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసి రైతులకు సమయానికి నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు స్పష్టం చేశారు. ప్రతి ప్రాజెక్టుపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించి పురోగతిని పర్యవేక్షిస్తామని తెలిపారు.

# నిరుపేద కుటుంబం నుంచి జాతీయ స్థాయి క్రికెటర్ వరకు

* **పోలీస్ విధుల్లోనూ, క్రీడా రంగంలోనూ మెరుస్తున్న సాయి**
**జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం, నగదు ప్రోత్సాహకం అందజేత....**

**హైదరాబాద్, మార్చి 05:**

జాతీయ స్థాయి క్రికెట్ క్రీడాకారుడైన కానిస్టేబుల్ సాయి కుమార్ ను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. క్రీడా రంగంలో ఆయన సాధించిన విజయాలను గుర్తించి అభినందించారు. తిరుపతి లో ఇటీవల నిర్వహించిన సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ లో సాయి అద్భుత ప్రదర్శన తో జట్టు ను సెమీ ఫైనల్ వరకు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే ఎలైట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్‌లో తెలంగాణ పోలీస్ క్రికెట్ జట్టు విజేతగా నిలవడంలోనూ ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఈ విజయాలతో జిల్లా పోలీస్ శాఖకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చారని ఎస్పీ ప్రశంసించారు. విధి నిర్వహణతో పాటు క్రీడా రంగంలోనూ రాణిస్తూ యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తున్న సాయి, నిరుపేద విద్యార్థులకు ఉద్యోగ మార్గదర్శకత్వం అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలేందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, సీసీ రాజేందర్ పాల్గొన్నారు.







# గాంధీ విగ్రహానికి అవమానం...

* **దుశ్చర్యకు పాల్పడిన వారిని శిక్షించాలి....**
* **విగ్రహానికి పాలాభిషేకం చేసిన అఖిల పక్ష నాయకులు....**

**హైదరాబాద్, మార్చి 05:**



మహాత్మా గాంధీ విగ్రహాన్ని అవమానం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తా వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి గుర్తు తెలియని వ్యక్తులు పశువుల పెడ పూయడం పట్ల అఖిలపక్షం నాయకులు నల్ల బ్యాజీలు పెట్టుకుని నిరసన చేసి రాస్తారోకో చేశారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుద్ధి చేసి, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అరగంట పాటు ట్రాఫిక్ స్తంభించింది. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ గాంధీ విగ్రహానికి పేడ పోయడం దుర్మార్గమైన చర్యని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘాతుకానికి పాల్పడ్డ వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అఖిల పక్ష నాయకులు గాంధీ విగ్రహాన్ని శుద్ధి చేసి మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి మెదక్ పట్టణ సీఐ మహేష్ చేరుకుని పరిశీలించి రాందాస్ చౌరస్తాలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు రాగి అశోక్, కనుగు భూపతి రాజు, మ్యాడమ్ బాలకృష్ణ, లక్ష్మీనారాయణ, ప్రసాద్, కొండ సంజీవ్, మేడిశెట్టి శంకర్, తదితరులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ ఇండ్లకు 111 కోట్లు చెల్లింపులు....

* **త్వరితగతిన పనులు పూర్తి చేయాలి...**
* **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**హైదరాబాద్, మార్చి 05:**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు జిల్లా వ్యాప్తంగా 5201 ఇందిరమ్మ ఇండ్లకు 111 కోట్లు చెల్లించినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన పనులు ప్రారంభించి, నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రతివారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల బిల్లులను చెల్లిస్తున్నట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ ఎంపీడీవో హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.





# హోలీ సంబరాల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్

**హైదరాబాద్, మార్చి 05:**

బోయిన్‌పల్లిలోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, చెడు పై మంచి గెలుపుకు సూచికైన హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త రంగులు నింపాలని ఆకాంక్షించారు. సంస్థ నిర్వహించిన కార్యక్రమాన్ని అభినందించారు. అనంతరం తుకారాం గేట్‌లోని తన నివాసం వద్ద పారిశుద్ధ్య కార్మికులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.



# అక్రమ క్వారీయింగ్ పై ఎన్హెచ్ఆర్సీ లో పిర్యాదు

**హైదరాబాద్, మార్చి 05:**

మానవ హక్కుల న్యాయవాది రామారావు ఇమ్మానేని, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి అనుబంధంగా ఉన్న రాఘవ కన్స్ట్రక్షన్స్‌పై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)కు ఫిర్యాదు చేశారు. రాజేంద్రనగర్‌లోని మానస లేఔట్‌లో, ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో అక్రమంగా క్వారీయింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, భద్రతా మరియు పర్యావరణ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆయన ఆరోపించారు. భారీ యంత్రాలతో తవ్వకాలు కొనసాగుతున్నాయని, దీంతో స్థానికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే తవ్వకాలను నిలిపివేసి విచారణ జరిపించాలని కోరారు. ఈ ఫిర్యాదును ఎన్‌హెచ్‌ఆర్‌సీ నమోదు చేసి డైరీ నెంబర్ 4720/IN/2026 కేటాయించినట్లు కమిషన్ ధృవీకరించింది.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**రామారెడ్డి రాజమద్ర న్యూస్**

రామారెడ్డి మండలంలోని అన్నారం గ్రామం రైతు వేదికలో బుధవారం రోజున కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉమలత, ఆర్ ఐ రవికాంత్, గ్రామ సర్పంచ్ లతా శ్రీనివాస్, ఉప సర్పంచ్ దయానంద్, వార్డ్ మెంబర్, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రామారెడ్డి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎఎస్పీ చైతన్య రెడ్డి

**రామారెడ్డి రాజముద్ర న్యూస్**




రామారెడ్డి మండలం పోలీస్ స్టేషన్ ను ఎఎస్పీ చైతన్య రెడ్డి బుధవారం రోజున తనిఖీ చేస్తూ రికార్డులు, పెండింగ్ కేసుల ఫైళ్లు, స్టేషన్ పరిపాలన విధానం, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, విచారణలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీ సమయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్. రామన్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ పి. రాజశేఖర్ , స్టేషన్ సిబ్బంది, హాజరయ్యారు. స్టేషన్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన ఏ ఎస్ పి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మరియు కేసులను వీలైనంత త్వరగా దర్యాప్తు చేయాలని సూచించినారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని

**వికారాబాద్ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్, రాజముద్ర న్యూస్:**

వికారాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గది, బియ్యం, పప్పులు, గుడ్లు కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని, హాజరు రిజిస్టర్ల ను వెరిఫై చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుధవారం తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్స్ ఏమి ఉన్నాయో ప్రశ్నించారు. రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలి, విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రశ్నలు అడిగి ఆన్సర్స్ తెలుసుకున్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు బాగా చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి, ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి అన్ని పాఠాలు చదవాలి, రాయాలి అని సూచించారు.

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**రామారెడ్డి రాజ ముద్ర న్యూస్**

రామారెడ్డి మండలం గిద్ద ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం బుధవారం రోజు నిర్వహించారు ,. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులకు సిఆర్పి మహమూద్ పరీక్ష ప్యాడ్లను ఇవ్వడం జరిగింది ఈ ప్యాడ్లను సర్పంచ్ సరిత శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ రాజు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది, కార్యక్రమంలో ఎంఈవో ఆనంద్ రావు. కాంప్లెక్స్ హెచ్ ఎం ఆనంద్, స్కూల్ హెచ్ఎం కన్నయ్య, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఏఏ పీసి అధ్యక్షురాలు భాగ్యమ్మ, సి ఆర్ పి మహమూద్ , మణిక్ రెడ్డి , విష్ణు , భోమేష్, రాజేశ్వర్, మహేష్, కైలాష్ ,స్వప్న ప్రియ , పి.ఇ.టి. శ్రీనివాస్ , పాల్గొన్నారు.

# శ్రీ సాయి విరాధ్యలో అంబరాన్నంటిన రంగుల హోలీ వేడుకలు

- **చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ హోలీ వేడుకల్లో పాల్గొన్న గేటెడ్ కమ్యూనిటీ నివాసితులు**
- **డీజే హోరులో రంగులు చల్లుకుంటూ డ్యాన్సులు వేసిన చిన్నారులు, యువతీ యువకులు**
- **రంగులు జల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్న శ్రీ సాయి విరాధ్య గ్రేటర్ కమ్యూనిటీ ఇంటి యజమానులు**




**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:**

గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ చెన్నారెడ్డి ఎంక్లేవ్‌లో ఉన్న శ్రీ సాయి విరాధ్య గేటెడ్ కమ్యూనిటీలో హోలీ రంగుల సంబరాలు అంబరాన్నంటాయి. శ్రీ సాయి హరిహర ఎస్టేట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు నివాసితులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యత, ఆనందం, స్నేహసంబంధాల ప్రతీకగా నిలిచాయి. ఉదయం తొలిపొద్దు పొడుస్తూనే కమ్యూనిటీ ఆవరణ రంగుల హరివిల్లుగా మారింది. ప్రవేశ ద్వారం వద్దనే పూలతోరణాలు, రంగురంగుల అలంకరణలు ఆహ్వానం పలికాయి. పిల్లలు చేతుల్లో రంగుల పొడులు పట్టుకొని ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొట్టగా, పెద్దలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ హోలీ శుభాకాంక్షలతో ఆప్యాయతను పంచుకున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ రంగుల సందడిలో మునిగిపోయారు. మహిళలు ప్రత్యేకంగా సిద్ధం చేసిన సంప్రదాయ వేషధారణలో పాల్గొని పండుగకు మరింత శోభ చేకూర్చారు. యువత ఉత్సాహానికి డీజే సంగీతం ఊపిరి పోశింది. శక్తివంతమైన సంగీత తాళాలకు అనుగుణంగా సమూహ నృత్యాలు సాగి, వేదిక మొత్తం కదిలింది.

ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన రైన్ డాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చినుకుల మధ్య పిల్లలు ఆడిపాడుతూ ఆనందంలో తేలిపోయారు. రంగులు, నీరు, సంగీతం కలగలిసి ఆవరణంతా ఒక వేడుకల వేదికగా మారింది. సుమారు గంటల తరబడి సాగిన ఈ సంబరాల్లో ప్రతి కుటుంబం ఒకే కుటుంబంలా కలిసిమెలిసి పండుగను జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా బిల్డర్ హరి రెడ్డి మాట్లాడుతూ, వేగవంతమైన జీవనశైలిలో ఇలాంటి ఉత్సవాలు మానసిక ప్రశాంతతను, ఉల్లాసాన్ని అందిస్తాయని తెలిపారు. సమూహంగా పండుగలు జరుపుకోవడం వల్ల పరస్పర అవగాహన పెరుగుతుందని, చిన్న చిన్న విభేదాలు సైతం తొలగిపోతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నివాసితుల మధ్య బంధాన్ని మరింత బలపరుస్తామని వెల్లడించారు. కమ్యూనిటీ ప్రతినిధులు సైతం పండుగ నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. భద్రత, పరిశుభ్రత, నీటి వసతి వంటి అంశాలపై ముందస్తు ఏర్పాట్లు చేసి వేడుకలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. రంగుల వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ పర్యావరణ హిత దృక్పథాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సైదులు గౌడ్, చైర్మన్ సంజీవ్, ట్రెజరర్ సతీష్, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్ రెడ్డి, వైస్ చైర్మన్ దుర్గ ప్రసన్న, మేనేజింగ్ కమిటీ సభ్యులు నాగరాజు, కృష్ణమాచార్యులు, అనిత, సుమన, మౌనిక, మేనేజర్ విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొని సంబరాల్లో భాగస్వాములయ్యారు. మొత్తం మీద శ్రీ సాయి విరాధ్యలో నిర్వహించిన ఈ హోలీ వేడుకలు నివాసితుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచేలా సాగి, రంగుల మధ్య బంధాలను మరింత పటిష్ఠం చేసిన స్మరణీయ సంబరాలుగా నిలిచాయి.

# జిఎస్ఐ 176వ వ్యవస్థాపక వేడుకలు

**ఖనిజ అన్వేషణలో సరికొత్త మైలురాళ్ళు**

**హైదరాబాద్, బండ్లగూడ:**

భారత ప్రభుత్వం, గనుల మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ అయిన భారతీయ భూవైజ్ఞానిక సర్వే సంస్థ (జిఎస్ఐ) 176వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు బుధవారం బండ్లగూడ – నాగోల్‌లోని కార్యాలయ ఆవరణలో అత్యంత వైభవంగా జరిగాయి. 1851లో స్థాపించబడిన ఈ సంస్థ, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద, పురాతన భూవైజ్ఞానిక సంస్థగా దేశ కీర్తిని చాటుతోంది.

**దేశ నిర్మాణంలో కీలక పాత్ర**

ఈ వేడుకలకు జిఎస్ఐ మాజీ డైరెక్టర్ జనరల్ ఎం. శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దక్షిణ ప్రాంత అదనపు డైరెక్టర్ జనరల్, కార్యాలయ అధిపతి వి.వి. మొగల్ నేతృత్వంలో సీనియర్ అధికారులు, సిబ్బంది సమక్షంలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఏఎండీ, ఎన్‌జీఆర్ఐ, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ వంటి ప్రముఖ సంస్థల ఉన్నతాధికారులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ డీడీజీ ఎస్.ఎన్. మహాపాత్రో స్వాగత ప్రసంగం చేస్తూ, 176 ఏళ్ల సంస్థ ప్రస్థానం దేశ పురోగతికి దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. శాస్త్రీయ పరిశోధనలు, ఖనిజ అన్వేషణ, సాంకేతిక ఆవిష్కరణల పట్ల సంస్థకున్న నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్లకు అనుగుణంగా వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణపై జిఎస్ఐ ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు.




**అత్యాధునిక సాంకేతికతతో ముందడుగు**

వి.వి. మొగల్ మాట్లాడుతూ, సంస్థ ఆవిర్భావం నుంచి దేశాభివృద్ధిలో పోషించిన కీలక పాత్రను గుర్తుచేశారు. ఇటీవల సాధించిన భూవైజ్ఞానిక విజయాలను కొనియాడుతూ, ప్రస్తుత భౌగోళిక రాజకీయాల దృష్ట్యా కీలకమైన ఖనిజ వనరుల అన్వేషణను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా దక్షిణ ప్రాంతంలో భూమి లోతుల్లో ఉన్న ఖనిజాలను గుర్తించడంలో జిఎస్ఐ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ముఖ్య అతిథి ఎం. శ్రీధర్ తన ప్రసంగంలో, 1851లో రైల్వేల కోసం బొగ్గు అన్వేషణతో మొదలైన సంస్థ ప్రస్థానం, నేడు ప్రపంచ స్థాయి భూవైజ్ఞానిక శాస్త్రీయ ఆవిష్కరణల వరకు ఎలా ఎదిగిందో వివరించారు. సముద్ర భూగర్భ అధ్యయనాలు, ప్రజా ప్రయోజన భూవిజ్ఞాన శాస్త్రాలను మరింత బలోపేతం చేయాలని కోరారు. అనంతరం, సంస్థ అభివృద్ధికి కృషి చేసిన మాజీ డైరెక్టర్ జనరల్ ఎం. శ్రీధర్ తో పాటు ఇతర పదవీ విరమణ చేసిన అధికారులను వి.వి. మొగల్ ఘనంగా సత్కరించారు.

**విద్యార్థులను ఆకట్టుకున్న మ్యూజియం**

చిన్నారుల్లో భూవిజ్ఞాన శాస్త్రంపై అవగాహన కల్పించే లక్ష్యంతో డాక్టర్ విలియం కింగ్ జియోలాజికల్ మ్యూజియంలో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. వివిధ రకాల ఖనిజాలు, అరుదైన శిలలు, శిలాజాల నమూనాలను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. డీడీజీ దీపక్ హజ్రా వందన సమర్పణ చేశారు. సంస్థ 176 ఏళ్ల ప్రస్థానానికి గుర్తుగా 176 త్రివర్ణ బెలూన్లను ఆకాశంలోకి ఎగురవేసి, జాతీయ గీతంతో వేడుకలను ముగించారు.

# జాతీయ ఆహార భద్రతా పథకం

**న్యూట్రిసీరియల్స్ జొన్నలో క్షేత్ర దినోత్సవం**

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :**

బుధవారం తెలంగాణ వ్యవసాయ శాఖ వికారాబాద్ వారి ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా వికారాబాద్ మండల పరిధిలోని మైలార్ దేవరం పల్లి గ్రామంలో జొన్న పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కోఆర్డినేటర్ టి రాజేశ్వర్ రెడ్డి, శాస్త్రవేత్త బి.రాజా మధు శేఖర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు జొన్న పంటలో ఆధునిక సాగు విధానాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించబడింది. క్షేత్ర దినోత్సవం సందర్భంగా జొన్న పంటలో మెరుగైన విత్తనాల ఎంపిక, సరైన విత్తే సమయం, ఎరువుల సమతుల్య వినియోగం, నీటి నిర్వహణ, కలుపు, తెగుళ్ల నియంత్రణ పద్ధతుల గురించి శాస్త్రీయంగా వివరించారు. అదనంగా అధిక దిగుబడి సాధించేందుకు అనుసరించాల్సిన సిఫార్సులు, ప్రభుత్వ పథకాల వివరాలు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ రైతులు జొన్న పంటలో శాస్త్రీయ సిఫార్సులను పాటించడం ద్వారా ఖర్చులు తగ్గించి అధిక లాభాలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. రైతులు ఈ కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ విధమైన కార్యక్రమాలు రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు రాజేశ్వర్ రెడ్డి, మధు శేఖర్, మండల వ్యవసాయ అధికారిని జి ప్రసన్నలక్ష్మి , ఏఈఓ ఫరీన్, సర్పంచ్ అనంతయ్య, ఉప సర్పంచ్ వసంత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# జనాభా లెక్కలకు తాత్కాలిక పద్ధతిలో నియామకం

**వికారాబాద్ పురపాలక సంఘం కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి**



వికారాబాద్ జిల్లా చీఫ్ ప్లానింగ్ కార్యాలయం, జిల్లాలోని 20 మండలాలు, 4 పురపాలక సంఘాలలో భారతదేశ జనాభా లెక్కలు, 2027 కార్యాక్రమాలు సమర్థవంతమైన అమలు కోసం ఈ నియామకాలు పూర్తిగా పొరుగు సేవల పద్ధతిలో సిబ్బందిని తత్కాలికంగ నియమించుకొనటకై తెలియజేయడమైనది. మొత్తం 26 టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు (20 మండలాలకు ఒక్కొక్కటి, 4 పురపాలక సంఘాలకు ఒక్కొక్కటి, చీఫ్ ప్లానింగ్ కార్యాలయానికి 2 టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు, 1 మల్టీ-టాస్కింగ్ స్టాఫ్ పోస్టు భర్తీ చేయబడును అని వికారాబాద్ పురపాలక సంఘం కమీషనర్ విక్రమ్ సింహ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నియామకాలు 20-02-2026 నుండి 30-06-2027 వరకు గరిష్ఠంగా 17 నెలలపాటు పొరుగు సేవ పద్ధతి ఆధారంగా ఉంటాయి. టెక్నికల్ అసిస్టెంట్‌కు నెలకు రూ. 25,000, మల్టీ-టాస్కింగ్ స్టాఫ్‌కు నెలకు రూ. 18,000 కన్సాలిడేటెడ్ వేతనం చెల్లించబడునని తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్, మల్టీ-టాస్కింగ్ స్టాఫ్ పోస్టుకు కంప్యూటర్ సైన్స్ ఎలక్ట్రానిక్స్‌లో డిగ్రీ, నిమిషానికి 25–30 పదాల టైపింగ్ వేగం, ఎంఎస్ ఆఫీస్‌లో డేటా ఎంట్రీ అనుభవం, డిజిటల్, మొబైల్ అప్లికేషన్లపై పరిజ్ఞానం అవసరమని తెలిపారు. ఈ నియామకాలు పూర్తిగా పొరుగు సేవల పద్ధతి ప్రాతిపదికన మాత్రమే ఉండి, భవిష్యత్తులో శాశ్వత నియామకంపై ఎటువంటి హక్కు ఉండదు. ఈపీఎఫ్ , ఈ ఎస్ ఐ సి వంటివి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమలు చేయబడతాయి. మీరు మీ యొక్క దరఖాస్తును (బయో డేటా ను), విద్యార్హత ధ్రువపత్రాలు, మీ యొక్క అనుబవం కలిగిన ధ్రువపత్రాలు, 02 ఫోటోలు, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రము అన్ని జతకలిపి 02 సెట్ల జిరాక్స్ కాపిలను మెప్మా, వికారాబాద్ మునిసిపాల్ ఆఫీసులో 04-03-2026 నుండి 09-03-2026 సాయంత్రం 5.00 గంటలలోపు సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు వికారాబాద్ మునిసిపాలిటీలో గల మెప్మా సెక్షన్లో సంప్రదించగలరు లేదా 9177933822, 9398003089 నంబరుకు కాల్ చేయొచ్చని తెలిపారు .

# హత్య కేసును చేదించిన పోలీసులు

## వివరాలు తెలిపిన మోమిన్ పెట్ సీఐ వెంకట్





వికారాబాద్, రాజముద్ర న్యూస్ : ఓ మహిళ హత్యకు గుర్తై 24 గంటల వ్యవధిలోనే నిందితులను అదుపులోకి తీసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలో చోటుచేసుకుంది. మోమిన్ పెట్ సీఐ వెంకట్ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామ శివారులో చోటుచేసుకున్న మినపల్లి బాలామణి భర్త రాములు నివాసం శంకరపల్లి గ్రామం ఈ మహిళ హత్య కేసును పోలీసులు 24 గంటల వ్యవధిలో విజయవంతంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది. మార్చి నెల 2 తేదీన నవాబుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లకొండ గ్రామ శివారులో ఒక మహిళ మృతదేహం లభ్యమైన విషయం తెలియగానే వెంటనే స్థానిక ఎస్ ఐ జి పుండలిక్ మృతురాలు కుమారుడు మినపల్లి శేఖర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి జి. వెంకట్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మొమిన్‌పేట్ సర్కిల్ తదుపరి విచారణ నిమిత్తం నివేదిక ఇవ్వడం జరిగింది. దర్యాప్తులో భాగంగా శాస్త్రీయ, సాంకేతిక సమాచారంతో నిందితుడు నాయకుడి శ్రీనివాస్ (46) నివాసం శంకర్పల్లి సొంత గ్రామం ఎల్లకొండ గుర్తించి అరెస్ట్ చేసి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, వికారాబాద్ ముందు హాజరు పరచి రిమాండ్‌కు పంపించడం జరిగింది. ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, నిందితుడు మృతురాలికి గతంలో పరిచయం ఉండేది. వ్యక్తిగత విభేదాలు, వారి ఇరువురి మద్యగల సంబంధం బయటపడుతుందనే భయంతో నిందితుడు ఈ దారుణానికి పాల్పడినట్లు తేలింది. వ్యక్తిగత ద్వేషం కారణంగా నిదితుడు ప్లాన్ ప్రకారం ఈ నేరం చేసినట్టు గుర్తించారు. ఈ కేసులో మృతురాలు ధరించిన బంగారు, వెండి ఆభరణాలు, మొబైల్ ఫోన్ గుర్తుతెలియని వ్యక్తి చంపి అపహరించినట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది. దర్యాప్తులో భాగంగా నిందితుడు శ్రీనివాస్ వద్ద నుండి మృతురాలుకి సంబందిచిన మొత్తం అపహరించిన ఆస్తిని పోలీసులు తిరిగి రికవరీ చేయడం జరిగింది . ఈ కేసును వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వికారాబాద్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి నిరంతర పర్యవేక్షణలో జి. వెంకట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మొమిన్‌పేట్ సర్కిల్ వేగవంతంగా దర్యాప్తు చేసి నిందితుడిని చట్టపరమైన ఆధారాలతో అదుపులోకి తీసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా జి. వెంకట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతి తీవ్రమైన నేరాన్ని శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక విశ్లేషణ చట్టపరమైన ప్రమాణాలతోనే దర్యాప్తు చేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయడం పోలీసుల ముఖ్య బాధ్యత అని, మహిళలపై నేరాల విషయంలో జీరో టాలరెన్స్ విధానం పాటించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సూచించినట్లు తెలిపారు.

# కత్తితో యువకుడి పై దాడి... కత్తితో యువకుడి పై దాడి...

- ముగ్గురు పై కేసు నమోదు...
- రిమాండ్ కి తరలించిన తిరుమలాయపాలెం ఎస్ ఐ కూచిపూడి జగదీష్

ఖమ్మం, రాజముద్ర న్యూస్




పాత కక్షల నేపథ్యంలో యువకుడు పై దాడి చేసి గాయపరిచిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన కుందూరు లాలు S/o లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మంగళవారం సాయంత్రం సుమారు 6:00 గంటల సమయంలో బీరోలు కమ్యూనిటీ హాల్ ముందు తన కొడుకు అయిన కుందూరు ఉదయ్ S/o లాలు అను అతనిని డబ్బులు ఇచ్చే విషయంలో, అదే గ్రామానికి చెందిన వేరే వ్యక్తులతో తిరుగుతున్నాడు అన్న ఉద్దేశంతో, అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అనగా 1.మిరియాల విక్రం రెడ్డి S/o నరసయ్య 2. వేల్పుల లింగరాజు S/o మల్సూర్ 3. కట్ల మహేష్ S/o ఉప్పయ్య లు దాడిచేసి పదునైన కత్తితో పొడవగా బలమైన గాయాలైనటువంటి ఉదయ్, ప్రాణాపాయ స్థితిలో ఉండగా ఖమ్మం నగరంలో కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి, ICU లో చికిత్స చేయిస్తూ బుధవారం ఉదయం తన తండ్రి ఇచ్చిన పిటిషన్ మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై కూచిపూడి జగదీష్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కుందూరు ఉదయ్ యొక్క స్టేట్ మెంట్ రికార్డ్ చేసి దాడి చేసిన ముగ్గురు వ్యక్తుల్ని బుధవారం అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పరిచినట్లు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు

# 99 రోజుల ప్రగతి ప్రణాళిక సమర్ధవంతంగా అమలు చేయాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్, రాజముద్ర న్యూస్ :




ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్ధవంతంగా అమలు చేయాలని, పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూల్స్, వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.

జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్ధవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్సు హాలు నందు అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమగ్ర దిశానిర్దేశం నిర్వహించారు. జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి–పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం – ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు, చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి కార్యక్రమం హోం, రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్–సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత,రక్షణ, డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని అన్నారు. మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం) అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు,విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. మే 18 నుండి మే 23 వరకు యువత, క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు. మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి జిల్లా స్థాయిలో కార్యాచరణపై మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు. మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడి–పొడి చెత్త వేరు సేకరణను సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు . మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ సుదీర్, రెవెన్యు అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగి లాల్, ఆర్ డి ఓ వాసుచంద్ర, డి ఆర్ డి ఏ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారిరాజారత్నం, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్, రాజముద్ర న్యూస్ :

బుధవారం వికారాబాద్ ఎన్నేపల్లి ఒకటి, రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ–స్కూల్ విద్యా కార్యక్రమాలు, హాజరు నమోదు పుస్తకాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. కలెక్టర్ పిల్లలతో ముచ్చటించి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సప్లిమెంటరీ పోషకాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, పిల్లల ఆరోగ్యం, శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. మిషన్ బగిరథ పైప్ లైన్ ను పరిశీలించారు. ప్రీ–స్కూల్ విద్యా కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు సమర్ధవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే గ్రౌండ్ లో ఉన్న ప్రాథమిక పాటశాలను పరిశీలించి విద్యార్థులతో ఇంగ్లిష్ స్టోరి లను చదివించారు.

# టెక్నీషియన్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, రాజముద్ర న్యూస్ :



వికారాబాద్ ఏ.టి.సి. ఐ.టి.ఐ.లో ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నీషియన్ కోర్సులు జిల్లా కేంద్రంలోని నూతనంగా ఏర్పడిన అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ (ఏ.టి.సి.)లో పీఎంకేవీవై 4.0 లోఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్ భాగంగా 18 సంవత్సరాలు నిండిన అభ్యర్థుల నుండి కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్. నరేంద్ర బాబు, ఎస్ ఏం షారుఖ్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఏ టీ సి తెలిపారు. మూడు నెలల కాలపరిమితి గల ఈ స్వల్పకాలిక శిక్షణ ద్వారా అభ్యర్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం సాధించవచ్చన్నారు. దీనికి పదవతరగతి, ఐ.టి.ఐ, డిప్లొమా, ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన వారు అర్హులు. పూర్తి వివరాలకొరకు ప్రభుత్వ ఏ టీ సి వికారాబాద్ కార్యాలయంనందు సంప్రదించగలరని ఆసక్తి గలవారు ఈఅవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఏం నరేంద్ర 919550112364. సంప్రదించాలన్నారు.

# జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి స్వర్ణకుమారి

వికారాబాద్, రాజముద్ర న్యూస్ :



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నాలుగు దశలలో 99 రోజుల ఆరోగ్య కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 6వ తేదీ నుండి 99 రోజులపాటు మాతృ, శిశు ఆరోగ్య సేవల కొరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి గైనకాలజిస్టుల ద్వారా ఎనీమియా స్క్రీనింగ్, అధిక ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీల గుర్తింపు, సర్వేకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, చిన్నపిల్లలకు పూర్తి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలు, విటమిన్ ఏ ద్రావణం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. యువతలో పరీక్షల ఒత్తిడి నిర్వహణకు కౌన్సిలింగ్ నిర్వహించడం, మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చికిత్సలు అందించడం, వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కోసం జెరియాట్రిక్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు ఆర్ బి ఎస్ కే టీముల ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి విస్తృతంగా గ్రామాలలో పట్టణాలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అందరు స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వాసుపత్రులను ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం నిర్వహించేలా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

# డీలర్లు రైతులకు నాణ్యమైన మందులు విక్రయించాలి



- డిఏఓ పుల్లయ్య
- ఏఓ వాణితో కలిసి పురుగుమందు దుకాణాల తనిఖీ

**ఖమ్మం, రాజముద్ర న్యూస్**

పురుగు మందుల డీలర్లు రైతులకు నాణ్యమైన మందులు విక్రయించాలని, ధరల సూచికను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని డీఏవో పుల్లయ్య సూచించారు.కూసుమంచి మండలంలోని పాలేరు, నరసింహులగూడెం, కోక్యాతండా, నేలపట్ల గ్రామాల్లోని పురుగు మందులు, ఎరువుల దుకాణాలను బుధవారం ఏఓ రామడుగు వాణితో కలిసి ఆయన తనిఖీ చేశారు. దీనిలో భాగంగా లైసెన్సులు,ఓఫారం లను పరిశీలించి డీలర్లు అందరూ పీసీలను ఓ ఫారంలను జతపరచాలన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులు యూరియా కొనుగోలు చేసుకోవాలని, యాప్ వాడకంలో ఇబ్బం దులు ఉంటే ఏఈవోలను సంప్రదించా లన్నారు. అనంతరం కూసుమంచి గ్రామంలో పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆయన వివరించారు. పురుగు మందులు పిచికారి చేసే సమ యంలో చేతులకు గ్లౌజులు, కళ్ళకు కళ్ళద్దాలు, ముక్కు, నోరు కప్పి ఉంచేలా మాస్క్ , బట్టల పైన ఓవర్ కోటు వంటివి ధరించి పురుగుమందును పిచికారి చేయడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చని, పురుగుమందుల వాడే విష యంలో పురుగుమందుల డబ్బాలపై ఎరుపు, పసుపు, నీలం, ఆకుపచ్చ రంగులో ఉండే గుర్తులను పట్టి అవి ఏ మోతాదులో విషపూరితమైనవో ఉంటుందని కావున పంటలో చీడపీడల తీవ్రతను బట్టి పురుగు మందులను ఎంచుకోవాలని సూచించారు. కుసుమంచి గ్రామంలో కన్నెబోయిన సురేష్ అనే రైతుతో సేఫ్ యూస్ ఆఫ్ పెస్టిసైడ్స్ కిట్ ను ధరింపజేసి పురుగుమందులు పిచికారీ చేయించారు.కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లోకల్ హాలిడే పేరుతో జాలిడేలో ఉపాధ్యాయులు






- జిల్లా కలెక్టర్ మాట వినకుండా సెలవు మంజూరు
- గందరగోళంగా ప్రభుత్వ పాఠశాలల విద్య
- ప్రశ్నార్ధకంగా విద్యార్థుల బంగారు భవిష్యత్
- నిబంధనల ఉల్లంఘన పై చర్యలు ఉండేనా..?

**ఖమ్మం, రాజముద్ర న్యూస్..**

దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని విధంగా మారింది కూసుమంచి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పని తీరు.పేద విద్యార్థులకు నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంటే కొందరు ఉపాధ్యాయులు తీరు మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది.ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా కొందరు ఉపాధ్యాయులు వారి వ్యక్తిగత అవసరాల కోసం ఇష్టానుసారంగా పాఠశాలలకి సెలవులను ప్రకటిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

### ఈసిఆర్ (ఎవ్రీ చైల్డ్ రీడ్) అట్టడుగున కూసుమంచి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎవ్రీ చైల్డ్ రీడ్(ఈసిఆర్) పేరుతో ప్రతి విద్యార్థికి తప్పకుండా చదవడం రావాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో సీఎం రేవంత్ రెడ్డి నుండి ప్రశంసలను కూడా అందుకున్నారు.ఇదిలా ఉండగా ఈ కార్యక్రమం అమలులో కూసుమంచి మండలం జిల్లాలోనే అట్టడుగులో ఉండటం శోచనీయం.ఇటీవల జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎవ్రీ చైల్డ్ రీడ్ పై హెడ్ మాస్టర్ లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలకి లోకల్ హాలిడే ఇవ్వకూడదని తెలిపారు.అయినప్పటికీ పలువురు పాఠశాల హెడ్ మాస్టర్ లు ఆయన మాటను లెక్క చేయకుండా మూడు కి మించి లోకల్ హాలిడేలను ప్రకటించారు.

### మూడు కి మించి లోకల్ హాలిడేల ప్రకటన..?

ప్రతి విద్యాసంవత్సరంలో ఉండే మూడు లోకల్ హాలిడేలను జూలై నెలలో సీత్లా భవాని,సెప్టెంబర్ నెలలో గణేష్ నిమజ్జనం,ఫిబ్రవరిలో శివరాత్రి మరుసటి రోజున లోకల్ హాలిడే ప్రకటించి మూడు సెలవులను వినియోగించుకున్నారు.కానీ హోళీ పేరుతో కొన్ని పాఠశాలలు నాలుగో లోకల్ హాలిడే ను దొరికితేనే దొంగ అన్న వ్యవహారంతో ప్రకటించినట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం.వీటిల్లో కూసుమంచి కాంప్లెక్స్ పరిధిలోని లాల్ సింగ్ తండా,సంధ్య, గైగోళ్ళపల్లి, ఉడుతలగూడెం, హత్యతండా, తురకగూడెం, చౌటపల్లి, పూరియా తండా, గ్రగడ్డతండా, దుబ్బతండా మల్లేపల్లి కాంప్లెక్స్ పరిధిలోని కోక్యాతండా, గన్యా తండా, గంగబండతండా, లింగరాంతండా, బూరే నిగుట్ట తండా,గట్టు సింగారం, తుమ్మల తండా, అజ్మీరా హిరామన్ తండా,జక్కేపల్లి ఎస్సీ కాలని,అదే విధంగా జీళ్ల చెరువు కాంప్లెక్స్ పరిధిలోని పోచారం ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలకి ఆయా పాఠశాలల హెడ్ మాస్టర్ లు బుధవారం లోకల్ హాలిడేను ప్రకటించగా నాయకన్ గూడెం కాంప్లెక్స్ పరిధిలోని ఏ ఒక్క పాఠశాల కూడా లోకల్ హాలిడే ఇవ్వలేదు.అయితే నాలుగో లోకల్ లోకల్ హాలిడే విషయం బట్టబయలు కాకుండా పలువురు పాఠశాల హెడ్ మాస్టర్ లు ఉపాధ్యాయల,విద్యార్థుల హాజరు పట్టికలను తారుమారు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. నాలుగు సెలవులు తీసుకుంటే చర్యలు తీసుకుంటాం:ఎంఈఓ రాయల వీరస్వామి పరిమితికి మించి లోకల్ హాలిడే వినియోగం పై మండల విద్యాధికారి రాయల వీరస్వామి ను ఆదాబ్ హైదరాబాద్ చరవాణిలో వివరణ కోరగా లోకల్ హాలిడే లను మూడు కంటే ఎక్కువ తీసుకోవడానికి వీలు లేదని,ఎవరైనా పాఠశాలలకు ఎక్కువ సెలవులు ప్రకటిస్తే విచారణ చేపట్టి సంబంధిత ఉపాధ్యాయుల పై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ముల్కనూరులో ముదురుతున్న సమస్యలు.. స్పందన ఎప్పుడు?

- చెత్తకుంట దుర్వాసనతో విద్యార్థుల ఆరోగ్యంపై ముప్పు
- మిల్లు దుమ్ము ధూళి, మురికి నీరు కాలువలతో కాలుష్యం దోమల విపత్తు
- బస్టాండ్ వద్ద ఎంపికగా నోటీసులపై వ్యాపారుల ఆగ్రహం



**భీమదేవరపల్లి, రాజముద్ర న్యూస్**

భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు గ్రామంలో ప్రజా సమస్యలు పేరుకుపోతున్నాయి. చెత్తకుంట నుంచి వ్యాపిస్తున్న దుర్వాసన, సొసైటీ మిల్లు నుంచి ఎగిసే ధూళి, మురికికాలువల సమస్యలతో గ్రామ జీవనం అస్తవ్యస్తమవుతోంది. పలు మార్లు ఫిర్యాదులు చేసినా సంబంధిత అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### చెత్తకుంటగా మారిన కుంట

గ్రామంలోని స్వతంత్ర సమరయోధుల భవనం పక్కనే ఉన్న కుంట పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయింది. స్థానిక చికెన్, మటన్ దుకాణాల నుంచి వచ్చే మాంస వ్యర్థాలను అక్కడే పడేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కాలనీల నుంచి వచ్చే మురుగునీరు కూడా అదే కుంటలో కలవడంతో దుర్వాసన భరించలేనంతగా వ్యాపిస్తోంది. దీంతో దోమలు విపరీతంగా పెరిగి జ్వరాలు, వైరల్ ఫీవర్లు, డెంగ్యూ వంటి వ్యాధుల ముప్పు పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### రోడ్లు, ట్రాఫిక్ భద్రత లోపాలు

బస్టాండ్ సమీపంలోని కొన్ని వాడల్లో సీసీ రోడ్డు నిర్మాణం జరగకపోవడంతో వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. మట్టి, నిల్వ నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అంబేద్కర్ కూడలిలో నడి రోడ్డుపై ఏర్పాటు చేసిన తెలంగాణ స్థూపం, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద సరైన ట్రాఫిక్ సూచికలు, రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదాల ముప్పు ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### విద్యార్థులపై ప్రభావం

ఆ కుంటకు అతి సమీపంలోనే మోడల్ స్కూల్ భవనం ఉంది. ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు అక్కడ విద్యనభ్యసిస్తున్నారు. హాస్టల్‌లో ఉండే పిల్లలు రాత్రివేళ దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు చెబుతు న్నారు. "పిల్లల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోంది. వెంటనే కుంటను శుభ్రపరచాలి" అని వారు డిమాండ్ చేస్తున్నారు. సమీపంలోని ఓపెన్ జిమ్ వద్ద వ్యాయామం చేసే వారికి కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమాచారం.

### మిల్లు కాలుష్యం

ముల్కనూరు సొసైటీకి చెందిన మిల్లు నుంచి ఎగిసే ధూళి పరిసర కాలనీలపై పడుతోంది. మురికినీరు కాలువల ద్వారా బయటకు రావడం వల్ల పర్యావరణం దెబ్బతింటోందని గ్రామస్థులు వాపోతున్నారు. ధూళి కారణంగా చిన్నపిల్లలు, వృద్ధుల్లో శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయని చెబుతున్నారు.

### ఎంపికగా నోటీసులా?

బస్టాండ్ పరిసరాల్లో మూడు దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులకు కూల్చివేత నోటీసులు జారీ చేయడం వివాదాస్పదమైంది. ఆర్టీసీ బస్టాండ్ కాంపౌండ్ వాల్ వరకు మాత్రమే నోటీసులు ఇచ్చి, సొసైటీ స్థలం వరకు ఉన్న ఇతర దుకాణాలకు ఇవ్వకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "నోటీసులు ఇస్తే అందరికీ ఇవ్వాలి. లేకపోతే ఎవరికి ఇవ్వకూడదు" అని వ్యాపారులు అంటున్నారు. గ్రామపం చాయతీ స్థలంపై స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### అధికారుల స్పందన ఎప్పుడు?

గ్రామంలో పెరుగుతున్న సమస్యలపై సంబంధిత శాఖలు సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చెత్తకుంట శుభ్రపరిచే పనులు, మురికికాలువల శుద్ధి, మిల్లు కాలుష్య నియంత్రణ, సీసీ రోడ్ల నిర్మాణం, ట్రాఫిక్ భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా గ్రామాన్ని సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. లేకపోతే ఆందోళనలకు దిగుతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. ముల్కనూరులో సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఎప్పుడు కదిలేరు? అన్న ప్రశ్న గ్రామంలో గట్టిగా వినిపిస్తోంది.






# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**రామారెడ్డి రాజ ముద్ర న్యూస్**

రామారెడ్డి మండలం గిద్ద ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం బుధవారం రోజు నిర్వహించారు ,. ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులకు సిఆర్పి మహమూద్ పరీక్ష ప్యాడ్లను ఇవ్వడం జరిగింది ఈ ప్యాడ్లను సర్పంచ్ సరిత శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ రాజు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది, కార్యక్రమంలో ఎంఈవో ఆనంద్ రావు. కాంప్లెక్స్ హెచ్ ఎం ఆనంద్, స్కూల్ హెచ్ఎం కన్నయ్య, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఏఏ పీసి అధ్యక్షురాలు భాగ్యమ్మ, సి ఆర్ పి మహమూద్ , మణిక్ రెడ్డి , విష్ణు , భోమేష్, రాజేశ్వర్, మహేష్, కైలాష్ ,స్వప్న ప్రియ , పి.ఇ.టి. శ్రీనివాస్ , పాల్గొన్నారు.



# ఐటీఐ, డిప్లమా, ఇంటర్ అభ్యర్థులకు భారీ అవకాశం

**సంగారెడ్డి, మార్చి 04**

తెలంగాణ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో మహేంద్ర ట్రాక్టర్స్ జహీరాబాద్‌లో 800 పైగా ఉద్యోగాలు, ఐటీఐ, డిప్లమా, ఇంటర్ అభ్యర్థులకు భారీ అవకాశం కల్పించారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (DEET ) ఆధ్వర్యంలో, రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ మహేంద్రా & మహేంద్రా ట్రాక్టర్స్ , భారీ స్థాయి నియామకాలను చేపట్టింది. జహీరాబాద్‌లోని తయారీ యూనిట్‌లో మొత్తం 800 పైగా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ నియామకాలు ప్రత్యేకంగా ఇంటర్మీడియట్, ఐటీఐ మరియు డిప్లమా అర్హత కలిగిన అభ్యర్థులకు లభించనున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య , జి ఏం డి ఐ సి తుల్జానాయక్ , మహేంద్రా & మహేంద్రా ట్రాక్టర్స్ సంస్థ ప్రతినిధులతో కలిసి రిక్రూట్మెంట్ 2026 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో మరిన్ని ఉద్యోగాలు సృష్టించేందుకు ఈ నియామకాలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని యువతకు ఇది ఎంతో మంచి అవకాశం అని , నిరుద్యోగ యువత తప్పక వినియోగించుకోవాలని ఆమె సూచించారు. జహీరాబాద్‌లోని మహేంద్ర ట్రాక్టర్స్ తయారీ యూనిట్ ఇటీవల ఉత్పత్తి విస్తరణలో భాగంగావివిధ విభాగాల్లో సిబ్బందిని నియమాకాపు ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది .




## వాంఖడేను సైలెంట్ చేస్తాం

### టీమిండియాకు సామ్ కరన్ హెచ్చరిక

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా నేడు జరగబోయే భారత్ ఇంగ్లాండ్ సెమీఫైనల్ పోరుకు ముందే వాతావరణం వేడెక్కింది. మైదానంలోకి అడుగుపెట్టక ముందే ఇంగ్లాండ్ ఆటగాళ్లు మైండ్ గేమ్స్ మొదలుపెట్టారు. ముఖ్యంగా ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు భారత అభిమానుల్లో సెగ పుట్టిస్తున్నాయి. వాంఖడే స్టేడియం అంటేనే క్రికెట్?కు పెట్టింది పేరు, అక్కడ ప్రేక్షకుల అరుపులతో స్టేడియం దద్దరిల్లిపోతుంది. అటువంటి స్టేడియాన్ని నిశ్శబ్దంగా మారుస్తామని సవాల్ విసరడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ముంబయిలో జరగబోయే ఈ కీలక పోరులో గెలిచి ఫైనల్?కు దూసుకెళ్లాలనే కసితో ఉన్న టీమిండియాను ఆ మాటలు ఎంతవరకు ప్రభావితం చేస్తాయో చూడాలి. సెమీ ఫైనల్?కు ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్?లో సామ్ కరన్ మాట్లాడుతూ గురువారం వాంఖడే స్టేడియం చాలా ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఉంటుందని తాను భావిస్తున్నట్లు నవ్వుతూ చెప్పారు. "ఒకవేళ స్టేడియంలోని ప్రేక్షకులు నిశ్శబ్దంగా ఉన్నారంటే, మైదానంలో ఇంగ్లాండ్ జట్టు చాలా బాగా రానిస్తుందని అర్థం" అని వివరించారు. ముంబయి క్రౌడ్ ఇచ్చే మద్దతు తమకు తెలుసని, కానీ వారిని సైలెంట్?గా చేయడం ద్వారా భారత్?పై ఒత్తిడి పెంచవచ్చని కరన్ అభిప్రాయపడ్డారు. అభిమానుల అరుపులను నియంత్రించగలిగితే తాము మ్యాచ్?లో ఆధిపత్యం ప్రదర్శిస్తున్నట్లేనని ధీమా వ్యక్తం చేశారు.

సామ్ కరన్ చేసిన ఈ వ్యాఖ్యలు 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ముందు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ చేసిన వ్యాఖ్యలను గుర్తుకు తెస్తున్నాయి. అప్పట్లో అహ్మదాబాద్?లోని లక్షా ముప్పై రెండు వేల మంది ప్రేక్షకులను నిశ్శబ్దంగా మార్చడం కంటే సంతృప్తినిచ్చే విషయం మరొకటి ఉండదని కమిన్స్ చెప్పారు. అన్నట్లుగానే ఆ మ్యాచ్?లో ఆస్ట్రేలియా భారత్?ను ఓడించి లక్షలాది మంది భారతీయుల హృదయాలను బద్దలు కొట్టింది. ఇప్పుడు సరిగ్గా అదే బాటలో సామ్ కరన్ కూడా స్టేడియంను సైలెంట్ చేస్తామంటూ వ్యాఖ్యానించడం భారత అభిమానులకు ఆ చేదు జ్ఞాపకాలను గుర్తు చేస్తోంది. భారత్?లో ఆడేటప్పుడు ఉండే హై వోల్టేజ్ శబ్దాన్ని తాము బ్లాక్ చేయగలమని సామ్ కరన్ పేర్కొన్నారు. ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఐపీఎల్ వంటి టోర్నీల వల్ల ఇక్కడి వాతావరణానికి, ప్రేక్షకులకు బాగా అలవాటు పడ్డారని చెప్పారు. "చాలా మంది యువ క్రికెటర్లు భారత్?తో సెమీస్ ఆడాలని కలలు కంటారు, మాకు ఆ అవకాశం రావడం గొప్ప విషయం" అని కరన్ అన్నారు. స్టేడియం లోపల ఎంత సౌండ్ ఉన్నా దానిని ఒక అద్భుతమైన అనుభవంగా తీసుకుంటామని, కానీ అంతిమంగా మా లక్ష్యం మాత్రం స్టేడియాన్ని నిశ్శబ్దంగా మార్చి ఫైనల్?కు వెళ్లడమేనని కరన్ స్పష్టం చేశారు. భారత్, ఇంగ్లాండ్ జట్లు టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్?లో తలపడటం ఇది వరుసగా మూడోసారి. 2022లో అడిలైడ్?లో జరిగిన సెమీస్?లో ఇంగ్లాండ్ 10 వికెట్ల తేడాతో భారత్?ను చిత్తు చేయగా, 2024లో జార్జ్ టౌన్ వేదికగా జరిగిన పోరులో భారత్ 68 పరుగులతో ప్రతీకారం తీర్చుకుంది. ఈ నేపథ్యంలో సామ్ కరన్ మాట్లాడుతూ 2022లో తాము ఆడిన ఆ 'పర్ఫెక్ట్ గేమ్'ను మళ్లీ రిపీట్ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆ రోజు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారని, జోస్ బట్లర్, అలెక్స్ హేల్స్ అద్భుతమైన బ్యాటింగ్?తో భారత్?ను ఓడించినట్లు గుర్తు చేసుకున్నారు. ఈ మ్యాచ్?లో తమ జట్టు నుంచి ఒక పర్ఫెక్ట్ గేమ్ వస్తుందా లేదా అనే విషయం తనకు అనవసరమని సామ్ కరన్ వ్యాఖ్యానించారు. "నాకు పర్ఫెక్ట్ గేమ్?తో పనిలేదు, ఏదో ఒక రకంగా మ్యాచ్ గెలిచి మరోసారి ప్రపంచకప్ ఫైనల్?కు చేరుకోవడమే నా ప్రధాన లక్ష్యం" అని కుండబద్దలు కొట్టారు. గత ఐదు వారాలుగా తాము పడుతున్న కష్టమంతా ఈ సెమీస్ గెలిచి ఫైనల్ చేరడానికేనని వివరించారు. గెలుపు కోసం ఎంతటి కష్టనష్టాలకైనా సిద్ధమని, వాంఖడే స్టేడియంలో భారత్?ను వారి సొంత ప్రేక్షకుల ముందే ఓడించి తీరుతామని సామ్ కరన్ ధీమా వ్యక్తం చేశారు. వాంఖడే స్టేడియం నరేంద్ర మోదీ స్టేడియం కంటే చిన్నదైనప్పటికీ, అక్కడి ప్రేక్షకులు చేసే సౌండ్ చాలా ఎక్కువగా ఉంటుంది. ముంబయి ప్రేక్షకుల మద్దతు సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియాకు కొండంత బలాన్ని ఇస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. సామ్ కరన్ వంటి ఆటగాళ్ల మైండ్ గేమ్స్?కు పడిపోకుండా, తమ సహజమైన ఆటతో ఇంగ్లాండ్?కు బుద్ధి చెప్పాలని టీమిండియా భావిస్తోంది. వెస్టిండీస్?పై సంజు శాంసన్ ఆడిన ఇన్నింగ్స్ ఇచ్చిన ఊపుతో భారత్ ఈ మ్యాచ్?లో కూడా పైచేయి సాధించాలని పట్టుదలతో ఉంది. సామ్ కరన్ విసిరిన ఈ 'సైలెన్స్' సవాల్ ను టీమిండియా స్వీకరించి, వాంఖడేలో ఇంగ్లాండ్ బౌలర్ల పని పడుతుందో లేదో చూడాలి.

# కీలక పోరుకు టీమిండియా సిద్ధం

**నేడు వాంఖడే మైదానం వేదికగా సెమీఫైన్-2**

**ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనున్న భారత్**

**అభిషేక్ శర్మపై వేటు పడే అవకాశం!**




**ముంబై:** ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. ముంబైలోని వాంఖడే మైదానం వేదికగా గురువారం రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యే సెమీఫైన్-2లో ఇంగ్లండ్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్ చేరనుండటంతో ఇరు జట్లు విజయమే లక్ష్యంగా సన్నదవ-ఎవుతున్నాయి. వెస్టిండీస్‌తో తమ ఆఖరి సూపర్-8 మ్యాచ్‌లో అసాధారణ ప్రదర్శనతో విజయం సాధించిన భారత్.. అదే జోరు కనబర్చి ఇంగ్లండ్‌ను మట్టికరిపించాలనుకుంటుంది. తద్వారా టీ20 ప్రపంచకప్ 2022 సెమీఫైనల్లో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటుంది. బలబలాల పరంగా ఇరు జట్లు పటిష్టంగా ఉండటంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. లీగ్ దశను భారత్ అజేయంగా ముగిస్తే.. సూపర్-8ను ఇంగ్లండ్ అజేయంగా ముగించి సెమీస్‌కు అర్హత సాధించింది. పేలవ ప్రదర్శనతో జట్టుకు భారంగా మారిన విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మను తుది జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. బ్యాటింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ అభిషేక్ శర్మ తీవ్రంగా నిరాశపర్చాడు. విండీస్‌తో మ్యాచ్‌లో రెండు సునాయస క్యాచ్‌లను వదిలేసాడు. ఇప్పటి వరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో మూడు సార్లు డకౌట్ అయిన అభిషేక్ శర్మ 80 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. ఆఫ్ స్పిన్నర్‌ను ఎదుర్కోవడంలో అభిషేక్ శర్మ తడబడుతున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని పక్కనపెట్టి రింకూ సింగ్‌ను ఆడించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ టీమ్‌మేనేజ్‌మెంట్ ఆ సాహసం చేయకపోవచ్చు. ఎలాంటి మార్పులు లేకుండా గత కాంబినేషన్‌నే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గత మూడు మ్యాచ్‌ల్లో తీవ్రంగా తడబడ్డాడు. ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. దాంతో వరుణ్ చక్రవర్తిని తప్పించి కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తారా? అనే చర్చ కూడా జరుగుతుంది. కానీ ఇంగ్లండ్‌పై వరుణ్ చక్రవర్తికి మెరుగైన రికార్డ్ ఉంది. కాబట్టి అతన్ని కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. అయితే వాంఖడే పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది. అలా అని కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తే టీమిండియా బ్యాటింగ్ డెప్త్ తగ్గనుంది. కాబట్టి మరోసారి కుల్దీప్ యాదవ్‌కు నిరాశే ఎదురవ్వనుంది. టీ20ల్లో ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో ఆడితే ప్రయోజనం ఉంటుందని టీమిండియా మేనేజ్‌మెంట్ గట్టిగా నమ్ముతుంది. వ్యూహాత్మకంగా కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలనుకుంటే వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్‌లో ఒకరు బెంచ్‌కు పరిమితమవుతారు. బ్యాటింగ్ లైనప్‌లో ఎలాంటి మార్పులు జరిగే ఛాన్స్ లేదు. ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, సంజూ ఆడనున్నారు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం సంజూను తిరిగి ఆడించగా.. అతను కెరీర్ బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. అభిషేక్ శర్మ కూడా చెలరేగితే టీమిండియాకు తిరుగుండదు. ఇషాన్ కిషన్, సూర్య, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ మిడిల్, లోయార్డర్‌లో ఆడనున్నారు. రింకూ సింగ్ బెంచ్‌కే పరిమితం కానున్నాడు. సూర్య ఒత్తిడిని పక్కనపెట్టి స్వేచ్ఛగా ఆడాల్సిన అవసరం ఉంది. జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బాధ్యతలు పంచుకోనుండగా.. హార్దిక్ అతనికి అండగా నిలవనున్నాడు. శివమ్ దూబేతో బౌలింగ్ వేయించలేని పరిస్థితి నెలకొంది. ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ ఎవరా? అనేది టీమిండియాకు సవాల్‌గా మారింది. సిరాజ్‌కు మరోసారి మొండి చెయ్యే ఎదురు కానుంది.

**ఇంగ్లండ్‌తో సెమీఫైనల్లో తలపడే భారత తుది జట్టు(అంచనా)**

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా.

## హిస్టరీ క్రియేట్ చేయనున్న జస్‌ప్రీత్ బుమ్రా..



టీ20 ప్రపంచకప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకుంది. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగనున్న రెండో సెమీఫైనల్ పోరుపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ మ్యాచ్ కేవలం భారత్ ఫైనల్ చేరుతుందా లేదా అన్నదానికే పరిమితం కాలేదు.. టీమిండియా గన్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కెరీర్‌లో ఒక మైలు రాయిని చేరుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో బుమ్రా 500 వికెట్ల క్లబ్‌లో చేర డానికి సరిగ్గా ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. ఇప్పటివరకు భారత క్రికెట్ చరిత్రలో కేవలం ఏడుగురు బౌలర్లు మాత్రమే ఈ అరుదైన ఘనతను సాధించారు. ఇప్పుడు ఆ దిగ్గజాల సరసన బుమ్రా పేరు కూడా చేరబోతోంది. ప్రస్తుతం బుమ్రా గణాంకాలు చూస్తే.. మూడు ఫార్మాట్లు (టెస్టులు, వన్డేలు, టీ20లు) కలిపి మొత్తం 499 వికెట్లు పడగొట్టాడు. ఇందులో టెస్టుల్లో 234 వికెట్లు, వన్డేల్లో 149 వికెట్లు, టీ20 ఇంటర్నేషనల్స్‌లో 116 వికెట్లు ఉన్నాయి. ఇంగ్లాండ్‌తో జరిగే ఈ సెమీఫైనల్ మ్యాచ్‌లో బుమ్రా ఒక్క వికెట్ తీసినా, అంతర్జాతీయ స్థాయిలో 500 వికెట్ల మార్కును అందుకున్న ఎనిమిదో భారత బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌గా, అది కూడా గాయాల బెడదను తట్టుకుంటూ ఇన్ని వికెట్లు తీయడం బుమ్రాలోని అసాధారణ ప్రతిభకు నిదర్శనం. భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన జాబితాను పరిశీలిస్తే.. అనిల్ కుంబ్లే (956), రవిచంద్రన్ అశ్విన్ (765), హర్భజన్ సింగ్ (717), కపిల్ దేవ్ (687), రవీంద్ర జడేజా (634), జహీర్ ఖాన్ (610), జవగల్ శ్రీనాథ్ (551) వంటి దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు బుమ్రా కూడా ఈ ఎలైట్ లిస్టులోకి చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా వాంఖెడే వంటి బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌పై ఇంగ్లాండ్ బ్యాటర్లను కట్టడి చేయడంలో బుమ్రా పాత్ర కీలకం కానుంది. జోస్ బట్లర్ లేదా సాల్ట్ వంటి కీలక వికెట్లను బుమ్రా తన 500వ వికెట్‌గా మార్చుకుంటాడేమో చూడాలి. ఈ వరల్డ్ కప్ టోర్నీలో టీమిండియా ప్రదర్శన అద్భుతంగా సాగుతోంది. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఒక్క ఓటమి మినహా, భారత్ అన్ని మ్యాచ్‌ల్లోనూ ఆధిపత్యం ప్రదర్శించింది. ముఖ్యంగా సూపర్ 8 చివరి పోరులో వెస్టిండీస్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించి సెమీస్‌కు దూసుకొచ్చింది. అటు ఇంగ్లాండ్ కూడా బలంగా ఉంది. ఇలాంటి హై వోల్టేజ్ మ్యాచ్‌లో బుమ్రా తన పదునైన యార్కర్లతో ఇంగ్లాండ్ వికెట్లను పడగొట్టి భారత్‌ను ఫైనల్‌కు చేరుస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. బుమ్రా రికార్డుతో పాటు భారత్ గెలుపు కూడా తోడైతే వాంఖడేలో పండుగే పండుగ.

## అభిషేక్ శర్మపై వేటు పడే అవకాశం!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. ముంబైలోని వాంఖడే మైదానం వేదికగా గురువారం రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యే సెమీఫైన్-2లో ఇంగ్లండ్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్ చేరనుండటంతో ఇరు జట్లు విజయమే లక్ష్యంగా సన్నదమవుతున్నాయి. వెస్టిండీస్‌తో తమ ఆఖరి సూపర్-8 మ్యాచ్‌లో అసాధారణ ప్రదర్శనతో విజయం సాధించిన భారత్.. అదే జోరు కనబర్చి ఇంగ్లండ్‌ను మట్టికరిపించాలనుకుంటుంది. తద్వారా టీ20 ప్రపంచకప్ 2022 సెమీఫైనల్లో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటుంది. బలబలాల పరంగా ఇరు జట్లు పటిష్టంగా ఉండటంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. లీగ్ దశను భారత్ అజేయంగా ముగిస్తే.. సూపర్-8ను ఇంగ్లండ్ అజేయంగా ముగించి సెమీస్‌కు అర్హత సాధించింది. పేలవ ప్రదర్శనతో జట్టుకు భారంగా మారిన విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మను తుది జట్టు నుంచి తప్పించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. బ్యాటింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ అభిషేక్ శర్మ తీవ్రంగా నిరాశపర్చాడు. విండీస్‌తో మ్యాచ్‌లో రెండు సునాయస క్యాచ్‌లను వదిలేసాడు. ఇప్పటి వరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో మూడు సార్లు డకౌట్ అయిన అభిషేక్ శర్మ 80 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. ఆఫ్ స్పిన్నర్‌ను ఎదుర్కోవడంలో అభిషేక్ శర్మ తడబడుతున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని పక్కనపెట్టి రింకూ సింగ్‌ను ఆడించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ టీమ్‌మేనేజ్‌మెంట్ ఆ సాహసం చేయకపోవచ్చు. ఎలాంటి మార్పులు లేకుండా గత కాంబినేషన్‌నే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గత మూడు మ్యాచ్‌ల్లో తీవ్రంగా తడబడ్డాడు. ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. దాంతో వరుణ్ చక్రవర్తిని తప్పించి కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తారా? అనే చర్చ కూడా జరుగుతుంది. కానీ ఇంగ్లండ్‌పై వరుణ్ చక్రవర్తికి మెరుగైన రికార్డ్ ఉంది. కాబట్టి అతన్ని కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. అయితే వాంఖడే పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది. అలా అని కుల్దీప్ యాదవ్‌ను ఆడిస్తే టీమిండియా బ్యాటింగ్ డెప్త్ తగ్గనుంది. కాబట్టి మరోసారి కుల్దీప్ యాదవ్‌కు నిరాశే ఎదురవ్వనుంది. టీ20ల్లో ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో ఆడితే ప్రయోజనం ఉంటుందని టీమిండియా మేనేజ్‌మెంట్ గట్టిగా నమ్ముతుంది. వ్యూహాత్మకంగా కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలనుకుంటే వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్‌లో ఒకరు బెంచ్‌కు పరిమితమవుతారు. బ్యాటింగ్ లైనప్‌లో ఎలాంటి మార్పులు జరిగే ఛాన్స్ లేదు. ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, సంజూ ఆడనున్నారు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం సంజూను తిరిగి ఆడించగా.. అతను కెరీర్ బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. అభిషేక్ శర్మ కూడా చెలరేగితే టీమిండియాకు తిరుగుండదు. ఇషాన్ కిషన్, సూర్య, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ మిడిల్, లోయార్డర్‌లో ఆడనున్నారు. రింకూ సింగ్ బెంచ్‌కే పరిమితం కానున్నాడు. సూర్య ఒత్తిడిని పక్కనపెట్టి స్వేచ్ఛగా ఆడాల్సిన అవసరం ఉంది. జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బాధ్యతలు పంచుకోనుండగా.. హార్దిక్ అతనికి అండగా నిలవనున్నాడు. శివమ్ దూబేతో బౌలింగ్ వేయించలేని పరిస్థితి నెలకొంది. ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ ఎవరా? అనేది టీమిండియాకు సవాల్‌గా మారింది. సిరాజ్‌కు మరోసారి మొండి చెయ్యే ఎదురు కానుంది.

**ఇంగ్లండ్‌తో సెమీఫైనల్లో తలపడే భారత తుది జట్టు(అంచనా)**

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా.

## పాక్ క్రికెట్‌లో కలకలం..



టీ20 వరల్డ్ కప్ 2026లో నిరాశాజనక ప్రదర్శన తర్వాత పాకిస్థాన్ క్రికెట్‌లో భారీ మార్పులు మొదలయ్యాయి. ఈ పరిణామాల్లో భాగంగా పాకిస్థాన్ సెలక్షన్ కమిటీ సభ్యుడు, మాజీ అంతర్జాతీయ అంపైర్ అలీం దార్ తన పదవికి రాజీనామా చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు లో సెలెక్టర్‌గా 2024లో చేరిన అలీం దార్, కమిటీలో జరుగుతున్న అంతర్గత వ్యవహారాలు, నిర్ణయాల్లో స్వేచ్ఛ లేకపోవడమే రాజీనామాకు ప్రధాన కారణమని తెలిపారు. టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ జట్టు సూపర్-8 దశలోనే బయటపడింది. ముఖ్యంగా భారత్, ఇంగ్లాండ్ జట్లపై వచ్చిన ఓటములు జట్టుపై తీవ్ర విమర్శలకు దారి తీశాయి. ఇప్పటికే జట్టు ఆటగాళ్లపై పీసీబీ భారీ జరిమానాలు విధించిన నేపథ్యంలో, అలీం దార్ రాజీనామా పాకిస్థాన్ క్రికెట్‌లోని అంతర్గత సమస్యలను బహిర్గతం చేసినట్టుగా భావిస్తున్నారు. పాకిస్థాన్ మీడియా నివేదికల ప్రకారం, టీ20 వరల్డ్ కప్ జట్టు ఎంపిక సమయంలో అలీం దార్ కొన్ని కీలక నిర్ణయాలకు వ్యతిరేకంగా ఉన్నారు. ముఖ్యంగా సీనియర్ ఆటగాళ్లు బాబర్ ఆజమ్, షాదాబ్ ఖాన్ ఎంపికను ఆయన తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. వారి తాజా ప్రదర్శనలను దృష్టిలో ఉంచుకుంటే జట్టులో స్థానం ఇవ్వకూడదని దార్ అభిప్రాయపడ్డారని సమాచారం. బదులుగా వికెట్ కీపర్-బ్యాటర్ మొహమ్మద్ రిజ్వాన్‌ను నంబర్-6 స్థానంలో స్పష్టమైన పాత్రతో ఆడించాలనే సూచన చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఈ సూచనలను పట్టించుకోకపోవడంతో చివరకు బాబర్ ఆజమ్, షాదాబ్ ఖాన్ జట్టులో చోటు దక్కించుకున్నారు. టోర్నమెంట్‌లో వారి ప్రదర్శన కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడం విమర్శలకు దారితీసింది. అలీం దార్ అసంతృప్తికి మరో ప్రధాన కారణం హెడ్ కోచ్ మైక్ హెసన్ జోక్యం అని సమాచారం. జట్టు ఎంపికలో కోచ్ అధిక ప్రభావం చూపడం వల్ల సెలక్షన్ కమిటీ స్వతంత్రత తగ్గిందని ఆయన భావించినట్లు తెలుస్తోంది. సెలెక్టర్ ఆకిబ్ జావేద్ మద్దతుతో హెసన్ నిర్ణయాలు తీసుకోవడం దార్‌కు నచ్చలేదని నివేదికలు చెబుతున్నాయి. ఇప్పటికే సెలక్షన్ కమిటీ సభ్యులు ఆకిబ్ జావేద్, అసద్ షఫీక్, డేటా అనలిస్ట్ ఉస్మాన్ హాష్మీ మాత్రమే మిగిలారు. ఈ నేపథ్యంలో పీసీబీ తమ సెలక్షన్ వ్యవస్థలో కీలక మార్పులు చేయాల్సిన అవసరం ఏర్పడింది. అలీం దార్ రాజీనామా పాకిస్థాన్ క్రికెట్‌లో కొనసాగుతున్న అంతర్గత విభేదాలకు స్పష్టమైన సంకేతంగా మారింది.

# మణిపురి బూంగ్‌కు బ్రిటిష్ అకాడమీ అవార్డు



మణిపురి భాషలో తెరకెక్కిన 'బూంగ్' చిత్రం ప్రతిష్టాత్మకమైన బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ 2026 అవార్డుల్లో సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం 'బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ ఫిల్మ్' కేటగిరీలో విజేతగా నిలవడమే కాకుండా బాఎ÷-టా గెలుచుకున్న తొలి భారతీయ సినిమాగా చరిత్ర సృష్టించింది. ఈ అద్భుత విజయం తర్వాత మేకర్స్ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీతో పాటు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ప్రపంచ వేదికపై భారతీయ ప్రాంతీయ సినిమా సత్తాను చాటిన ఈ చిత్రం మార్చి 6న థియేటర్లలోకి రాబోతుంది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాతలు ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వానీ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించగా, లక్ష్మీప్రియ దేవి దర్శకత్వం వహించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే, మణిపూర్‌లోని ఒక మారుమూల గ్రామానికి చెందిన 'బూంగ్' అనే చిన్నారి చుట్టూ కథ తిరుగుతుంది. తన తల్లి ముఖంలో చిరునవ్వు చూడాలని తపించే ఆ బాలుడు, ఆమెకు ఇచ్చే అత్యంత విలువైన బహుమతి తన తండ్రిని తిరిగి ఇంటికి తీసుకురావడమేనని బలంగా నమ్ముతాడు. ఈ క్రమంలో తన స్నేహితుడితో కలిసి తండ్రి కోసం అతడు చేసే అన్వేషణ, ఆ ప్రయాణంలో ఎదురయ్యే అనుభవాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. దర్శకురాలు లక్ష్మీప్రియ దేవి చిన్నపిల్లల అమాయకత్వాన్ని, వారిలోని స్వచ్ఛమైన ప్రేమను అత్యంత సహజంగా వెండితెరపై ఆవిష్కరించారు.



# కమల్, రజనీ మూవీపై సర్వత్రా ఆసక్తి

## వచ్చే యేడు షూటింగ్ మొదలవుతుందని టాక్

46 ఏళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత లెజెండరీ యాక్టర్లు కమల్ హాసన్, రజనీకాంత్ కాంబోలో సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి 'జైలర్'ఫేం నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ప్రతీ రోజు ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తోంది. తాజా న్యూస్ ఒకటి మూవీ లవర్స్‌తోపాటు అభిమానుల్లో క్యూరియాసిటీ రేకెత్తిస్తుంది. సినిమా షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా..? అని ఎదురు చూస్తున్నఅభిమానుల కోసం అదిరిపోయే వార్త షేర్ చేశాడు మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్. ఈ టాలెంటెడ్ కంపోజర్ ప్రకారం ఈ మూవీ షూట్ వచ్చే ఏడాది మొదలు కానుందని చెప్పాడు. ప్రస్తుతం రజినీకాంత్, కమల్ హాసన్ తమ కమిట్‌మెంట్స్ పూర్తి చేసుకున్న తర్వాత ఈ ప్రాజెక్ట్ షూటింగ్‌లో చేరనున్నారని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్ నిర్మిస్తోంది. కాగా ఈ సినిమాని 80స్, 90స్‌లో ఉపయోగించిన ఫిల్మ్ కెమెరాలతో షూట్ చేయనున్నారంటూ ఓ క్రేజీ అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. నెల్సన్, రాజీవ్ మీనన్ ఇప్పటికే ప్రోమోను ఇదే పద్ధతిలో షూట్ చేయాలనుకున్నా.. టైం తక్కువగా ఉండటం వల్ల డిజిటల్ మెథడ్‌లో ప్రోమోను తెరకెక్కించారని ఇన్‌సైడ్ టాక్. మల్టీస్టారర్ స్పెషల్ గ్లింప్స్ కూడా విడుదల చేయగా.. గ్లింప్స్‌లో కమల్-రజనీ ఇద్దరూ ఎవరు స్టైల్‌లో వారు కనిపిస్తూ.. కాస్ట్యూమ్స్, బూట్లు, బెల్ట్, వాచ్, కళ్లద్దాలతో ఒకరినొకరు డామినేట్ చేసుకునేలా కనిపిస్తూ సందడి చేస్తున్నారు.




# సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని ఓ మంచి చిత్రం

## నటుడు శివాజీ వెల్లడి

శివాజీ, లయ మరోసారి నవ్వులు పంచేందుకు సిద్ధమయ్యారు. వారిద్దరూ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకుడు. 'ఈటీవీ విన్' ఒరిజినల్ మూవీగా రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ఈనెల 6న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో శివాజీ మాట్లాడుతూ మన దేశంలో వినోదం అనగానే సినిమానే గుర్తుకొస్తుందన్నారు. ఈటీవీ విన్ నుంచి సినిమా వస్తుందంటే ఆడియన్స్‌లో ఆసక్తి రెట్టింపు అవుతుంది. వారికి మరింత వినోదం ఇవ్వడం కోసం ఈటీవీ విన్ ప్రత్యేక ఆఫర్‌ను కూడా ప్రకటించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ. 499కే నాలుగు టికెట్స్‌తోపాటు లార్జ్ పాప్‌కార్న్, ఎంపిక చేసిన మల్టీప్లెక్స్‌ల్లో రూ. 799కే నాలుగు టికెట్స్‌తోపాటు లార్జ్ పాప్‌కార్న్ అందించాలని నిర్ణయించుకుంది. సినిమా అందరికీ చేరువకావాలనే ఈ ఆఫర్‌ను 'ఈటీవీ విన్' బిజినెస్ హెడ్ సాయికృష్ణ ప్రకటించారు. సినిమా థియేటర్‌లలో పాప్‌కార్న్ అనేది చాలా పెద్ద ఇష్యూ.. దాన్ని ఈటీవీ విన్ సెట్ చేసేసింది. ఈ సినిమా కచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది. కుటుంబసమేతంగా చూసి ఎంజాయ్ చేసే చిత్రమిది. నేను ఈ సినిమాకు ఖర్చు పెట్టాల్సింది అంతా కూడా స్క్రీన్ మీదే పెట్టాను. ఒక్కోసారి టీచర్‌లా ప్రవర్తించాను. అలా ఉండడానికి కారణం.. ఒక గొప్ప సంస్థ నన్ను నమ్మి నాకు ఓ బాధ్యత ఇచ్చినప్పుడు వాళ్లకు మంచి అవుట్‌పుట్ ఇవ్వాలి. అందుకే ఈ సినిమాకు మరింత కష్టపడి వర్క్ చేశాను. వాళ్లకు మాట ఇచ్చినట్లు మంచి చిత్రం తీశాను. ఈ ఆఫర్‌ను మాత్రం అందరూ గుర్తుపెట్టుకోండి అని అన్నారు.




# యశ్ టాక్సిస్ జూన్‌కి వాయిదా




యశ్ హీరోగా రానున్న తాజా సినిమా 'టాక్సిక్' గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టింది. మొదట ఈ మూవీని మార్చి 19న విడుదల చేయాలని భావించారు. కానీ, ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా దీన్ని జూన్ 4కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. 'మేం ఈ 'టాక్సిక్'ను అన్ని భాషల్లో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్‌లోనూ రిలీజ్ చేయాలి. ప్రస్తుతం పశ్చిమాసియాలో పరిస్థితులు అందరికీ తెలిసినవే. ఇలాంటి సమయంలో సినిమాను విడుదల చేయడం సరైన నిర్ణయం కాదు. అందుకే వాయిదా వేస్తున్నాం' అని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఇక ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించ నుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.

# రై రై రారా పాటకు భారీగా లైక్స్



పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్ కలయికతో రూపొందుతున్న ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా విడుదలైన సెకండ్ సింగిల్ 'రై రై రా రా' లిరికల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి రికార్డులు సృష్టిస్తోంది. ఈ పాటకు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చి స్వయంగా ఆలపించడం విశేషం. అనంత శ్రీరామ్ అందించిన సాహిత్యం మాస్, మోటివేషనల్ టచ్‌తో ఆకట్టుకుంటోంది. జానీ మాస్టర్ రూపొందించిన కొరియోగ్రఫీ ఈ సాంగ్‌కు హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రామ్ చరణ్ వేసిన గ్రేస్‌ఫుల్ స్టెప్పులు, ఫాస్ట్ మూమెంట్స్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. కొందరు అభిమానులు ఆయన డ్యాన్స్‌ను 'చిరుత' రోజుల్ని గుర్తు చేసేలా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఈ పాటపై మెగాస్టార్ చిరంజీవి కూడా ప్రశంసలు కురిపించారు. 'రై రై రా రా' సాంగ్ ఎనర్జీ, ఎమోషన్, సినీమాటిక్ బ్రిలియన్స్‌తో అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. రామ్ చరణ్ డ్యాన్స్ తనను ఎంతో గర్వపడేలా చేసిందని, స్క్రీన్‌పై ఆయన గ్రేస్ ప్రత్యేకంగా మెరిసిందని వ్యాఖ్యానించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా, ఏఆర్ రెహమాన్ సంగీతం, జానీ మాస్టర్ కొరియోగ్రఫీ, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, లిరిసిస్ట్ అనంత శ్రీరామ్ అందరి కృషి వల్లే ఈ సాంగ్ మరోస్థాయికి వెళ్లిందని అభినందించారు. ఈ ప్రశంసలకు బుచ్చిబాబు సానా భావోద్వేగంగా స్పందిస్తూ, మెగాస్టార్ నుంచి వచ్చిన మాటలు జీవితాంతం గుర్తుండిపోతాయని తెలిపారు. రికార్డుల విషయానికి వస్తే, విడుదలైన 24 గంటల్లోనే 'రై రై రా రా' లిరికల్ వీడియో 46.1 మిలియన్ వ్యూస్ సాధించి టాలీవుడ్‌లో అత్యధిక వ్యూస్ అందుకున్న లిరికల్ సాంగ్‌గా నిలిచింది. మాస్ బీట్, ఎనర్జిటిక్ ట్యూన్, రామ్ చరణ్ డ్యాన్స్ అన్నీ కలిసి ఈ రికార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించాయి. అయితే టాప్ లిరికల్ వ్యూస్ జాబితాలో రెండో స్థానంలో కూడా 'పెద్ది' చిత్రానికే చెందిన 'చికిరి చికిరి' పాట 29.19 మిలియన్ వ్యూస్‌తో నిలవడం విశేషం.

Printed, Published and Owned by **RAVU RAJITHA,** Printed at **KAKATHIYA PRINTERS,** LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS,** Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684,** Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com